సాయి సూర్య TV

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229








ప్రచురణ: హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 37 ఎడిటర్ : పొలగోని రాజేష్ బుధవారం 30 ఏప్రిల్ -2025 పేజీలు : 8 వెల : 4-00




## నేడు విజయవాడకు సిఎం రేవంత్

దేవినేని ఉమ తనయుడి వివాహానికి హాజరు

పెళ్లిలో చంద్రబాబును కలుసుకునే ఛాన్స్

మిగతాది 2లో...

# పెగాసస్ వ్యవహారంపై సుప్రీం సంచలన వ్యాఖ్యలు

### దేశ వ్యతిరేక శక్తుల కోసం ఉపయోగిస్తే తప్పేంటని ప్రశ్న

### పహల్గాం దాడులతో పరిస్థితి ఎలా ఉందో ఊహించుకోవచ్చు

### పెగాసస్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం వెల్లడి



న్యూఢిల్లీ,ఏప్రిల్29 )
:దాదాపు నాలుగేళ్ల క్రితం దేశ రాజకీయాలను కుదిపేసిన పెగాసస్ వ్యవహారం పై సుప్రీం సంచలన వ్యాఖ్యలు చేసింది. దేశ వ్యతిరేక శక్తుల కోసం ఉపయోగిస్తే తప్పు లేదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ స్పైవేర్‌ను వినియోగించి దేశంలోని పాత్రికేయులు, పౌరసమాజ ప్రముఖులపై నిఘా పెట్టారన్న ఆరోపణలపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి.. దీనిపై మంగళవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. జాతీయ భద్రతా ప్రయోజనాల కోసం ఓ దేశం స్పైవేర్‌ను కలిగి ఉండటం తప్పులేదని కోర్టు స్పష్టంచేసింది. అయితే,అది ఎలా,ఎవరిపై ఉపయోగించారన్న దాని గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది

మిగతాది 2లో...

## నేడు తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

-ఏర్పాట్లు చేసిన విద్యాశాఖ




## తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్

7వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు నిర్ణయం

సమ్మె పోస్టర్ ఆవిష్కరించిన కార్మిక జెఎసి



2

## ఆదివాసీల ప్రయోజనాలకు విఘాతం కలిగించొద్దు

-మంత్రి సీతక్క వెల్లడి



వరంగల్,ఏప్రిల్29
ఆదివాసీల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఆపరేషన్ కగార్‌ను తక్షణం నిలిపివేయాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు. శాంతియుత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వాల లక్ష్యంగా ఉండాలన్నారు.మావోయిస్టు పార్టీలను సమూలంగా అంతమొందించడమే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌పై మంత్రి సీతక్క స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ, చత్తీస్‌గడ్ సరిహద్దుల్లో శాంతియుత వాతావరణం నెలకొనాలని అన్నారు. మధ్యభారతంలోని ఆదివాసి ప్రాంతాలు రాజ్యాంగంలోని షెడ్యూల్ 5 పరిధిలోకి వస్తాయని తెలిపారు.

మిగతాది 2లో...

## మిస్ వరల్డ్ పోటీలకు పటిష్ట ఏర్పాట్లు

**లోటుపాట్లు లేకుండా పక్కాగా భద్రతా చర్యలు**

**చారిత్రక ప్రాంతల సందర్శనకు ఏర్పాటు చేయండి**

**అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి**



హైదరాబాద్,ఏప్రిల్29
మిస్ వరల్డ్ పోటీలను అ÷-యతంత కట్టుదిట్టమైన భద్రతమధ్య నిర్వహించాలని, ఎక్కడా లోటుపాట్లు రాకుండా చూసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పోటీల్లో పాల్గొనేందుకు వస్తున్న వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఉన్నతాధికారులనురేవంత్ రెడ్డి ఆదేశించారు. అందులోభాగంగా ఎయిర్ పోర్టులు, అతిథులు బస చేసే హోటళ్లతోపాటు అందాల పోటీలు జరిగే ప్రదేశాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. మిస్ వరల్డ్ 2025 ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో భాగంగా ఉన్నతాధికారులకు ఆయన కీలక సూచనలు చేశారు. ఈ పోటీలకు వచ్చే అతిథులు .. తెలంగాణలోని చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు- చేయాలన్న సూచించారు. విభాగాల వారీగా ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని ఉన్నతాధికారులకు సీఎం వివరించారు. అలాగే నగరంలో పెండింగ్‌లో ఉన్న బ్యూటిఫికేషన్ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభమయ్యే నాటి నుంచి పూర్తయ్యే వరకు చేపట్టే కార్యక్రమాలు, ఏర్పాట్లకు సంబంధించిన పూర్తి స్థాయి ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు.

## బిజెపి, కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలు

-కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదికలో అవినీతి ప్రస్తావన లేదు

-ఉత్తమ్ వ్యాఖ్యలను ఖండించిన మాజీమంత్రి హరీష రావు



2

# సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నాం

### పహల్గామ్ ఉగ్రదాడిపై ప్రధానమంత్రి మోదీ కీలక భేటీ



పహల్గామ్ ఉగ్రదాడి ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపిన నేపథ్యంలో, భద్రతా పరిస్థితులపై చర్చించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఢిల్లీలోని ప్రధానమంత్రి అధికారిక నివాసంలో జరిగిన ఈ కీలక భేటీలో దేశ భద్రతకు సంబంధించిన కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు.సుమారు గంటన్నర పాటు సాగిన ఈ సమావేశానికి రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ తో పాటు త్రివిధ దళాల అధిపతులు, ఇతర కీలక భద్రతా అధికారులు హాజరయ్యారు. ప్రధాని నివాసం ఈ అత్యున్నత స్థాయి చర్చలకు వేదికైంది.

ముఖ్యంగా పహల్గామ్ దాడి అనంతర పరిణామాలు, సరిహద్దుల్లో ప్రస్తుత భద్రతా వాతావరణం, దేశ అంతర్గత భద్రతకు సంబంధించిన అంశాలపై ఈ సమావేశంలో కూలంకషంగా చర్చించారు. ఉగ్రవాద ముప్పును ఎదుర్కోవడానికి భవిష్యత్తులో చేపట్టాల్సిన చర్యలపై కీలక వ్యూహరచన జరిగినట్లు తెలుస్తోంది.

మిగతాది 2లో...

## దేశానికి రోల్ మోడల్‌గా భూ భారతి

భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి



# పెగాసస్ వ్యవహారంపై సుప్రీం సంచలన వ్యాఖ్యలు

. పెగాసస్ ఆరోపణలపై స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనను పరోక్షంగా ప్రస్తావిస్తూ.. ప్రస్తుతం మన దేశం ఎలాంటి పరిస్థితిలో ఉందో అందరికీ తెలుసు. మనం అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఇక, సాంకేతిక బృందం నివేదిక గురించి మాట్లాడుతూ.. దేశ భద్రత, సార్వభౌమత్వానికి సంబంధించిన నివేదికను బహిర్గతం చేయడం సరికాదు. ఒకవేళ ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు దాని గురించి తెలుసుకోవాలనుకుంటే.. వారికి సమాచారం అందిస్తాం. అంతేగానీ.. వీధుల్లో చర్చించుకునే ఓ డాక్యుమెంట్‌గా ఈ నివేదిక మారకూడదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈసందర్భంగా పిటిషన్ తరఫున న్యాయవాది మాట్లాడుతూ.. పెగాసస్ స్పైవేర్‌ను ఉపయోగిస్తోందా? లేదా అన్న విషయాన్ని కేంద్రం స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. అంతేగాక, ఈ ఆరోపణలపై దర్యాప్తు జరిపి సాంకేతిక నిపుణుల బృందం నివేదిక కోసం సర్వోన్నత న్యాయస్థానం గతంలో ఆదేశించిందని, ఇప్పటివరకూ ఆ నివేదిక అందలేదని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. దాన్ని వెంటనే బహిర్గతం చేయాలని కోరారు. దీనికి ధర్మాసనం బదులిస్తూ.. దేశం స్పైవేర్‌ను వినియోగిస్తే గనుక అందులో తప్పేముంది. అయితే, దాన్ని ఎవరిపైన ఉపయోగిస్తున్నారన్నదే ఇక్కడ ప్రశ్న. పౌర సమాజంపై కాకుండా.. దేశ వ్యతిరేక శక్తులపై దీన్ని వినియోగిస్తే గనుక అందులో ఏ తప్పు లేదు. దేశ భద్రత విషయంలో రాజీపడకూడదు. ఒకవేళ సామాన్య పౌరులపై ఉపయోగిస్తే గనుక దాని గురించి మేం దర్యాప్తు జరిపిస్తాం. ఉగ్రవాదులు గోప్యత హక్కును కోరకూడదు. అయితే, సామాన్య పౌరుల గోప్యతకు మేం తప్పకుండా రక్షణ కల్పిస్తామని స్పష్టంచేసింది. ఇజ్రాయెల్‌కు చెందిన ఎన్ఎస్ఓ గ్రూప్ అనే సంస్థ 'పెగాసస్' స్పైవేర్‌ని అభివృద్ధి చేసింది. నిఘా కార్యకలాపాల కోసం ఈ స్పైవేర్‌ను ఎన్ఎస్ఓ పలు ప్రభుత్వాలు, ప్రభుత్వ అధీనంలో పనిచేసే సంస్థలకు విక్రయిస్తుంటు-ంది. అయితే, ఈ పెగాసస్‌ను ఉపయోగించి పాత్రికేయులు, పౌరసమాజ ప్రముఖుల ఫోన్లను హ్యాక్ చేశారంటూ 2021లో ఓ అంతర్జాతీయ పత్రిక సంచలన కథనం ప్రచురించింది. భారత్ నుంచి 300 మంది ఫోన్లు హ్యాక్ అయినట్లు- పేర్కొంది. వీరిలో రాజకీయ ప్రముఖులు కూడా ఉన్నట్లు- తెలిపింది. దీంతో ఈ వివాదం దేశ రాజకీయాలను కుదిపేసింది. అనంతరం దీనిపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ క్రమంలోనే పెగాసస్‌పై విచారణకు ఆదేశించిన సుప్రీం.. ముగ్గురు సభ్యులతో స్వతంత్ర నిపుణుల కమిటీని నియమించింది. ఆ కమిటీ- నివేదిక రూపొందించింది.

# నేడు తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

హైదరాబాద్,ఏప్రిల్29

తెలంగాణ పదో తరగతి ఫలితాలు బుధవారం విడుదల కానున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ అధికారికంగా ప్రకటించింది. ఈ సారి కొత్తగా మార్కులతో పాటు- సబ్జెక్టుల వారీగా గ్రేడ్స్ ప్రకటించనున్నారు. ఆ విధంగానే మార్క్స్ మెమోలు జారీ కానున్నాయి. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరిగిన పది పరీక్షలకు 5 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. విడుదలయిన పదో తరగతి ఫలితాలను వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. ఇక నుంచి పదో తరగతి మెమోల్లో సబ్జెక్టులవారీగా మార్కులు, గ్రేడ్లు ఇవ్వనున్నారు. జీపీఏ అనేది తీసివేయనున్నారు. మార్కుల మెమోలపై సబ్జెక్టులవారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడు పొందుపరచనున్నారు. చివరగా విద్యార్థి పాసయ్యారా? ఫెయిల్ అయ్యారా? అనేది వివరంగా ఇస్తారు. ఇంకా బోధనేతర కార్యక్రమంలో స్టూడెంట్స్‌కు గ్రేడ్లు ఇస్తారు. వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ ఎడ్యుకేషన్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ అనే నాలుగు కో కరిక్యులర్ యాక్టివిటీ-స్‌కు సంబంధించిన గ్రేడ్లు కూడా ముద్రిస్తారు.

# నేడు విజయవాడకు సిఎం రేవంత్

హైదరాబాద్,ఏప్రిల్29 :

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. బుధవారం విజయవాడ వెళ్లనున్నారు.. బెజవాడలో జరగనున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుడు వివాహానికి హాజరు కాబోతున్నారు రేవంత్ రెడ్డి.. ఇక, విజయవాడ పర్యటన కోసం ఉదయం 9.15 గంటలకు హైదరాబాద్‌లోని బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి బయల్దేరి వెళ్లనున్నారు.. ఉదయం 10.40 గంటలకు కానూరు ధనేకుల ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణానికి చేరుకుంటారు.. ఉదయం 10.50 గంటల నుండి 11.30 గంటల వరకు అయన కల్యాణ మండపం నందు.. దేవినేని ఉమా కుమారుడు వివాహానికి హాజరై.. వధూవరులను ఆశీర్వదించనున్నారు.. విజయవాడ నుంచి తిరిగి మధ్యాహ్నం ఒంటి గంటకు బేగంపేట్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకోనున్నారు సీఎం రేవంత్ రెడ్డి..కాగా, గత వారం హైదరాబాద్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు.. తన కుమారుడు వివాహానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను సీఎంకు అందించి వివాహానికి రావాల్సిందిగా ఆహ్వానించారు.. మరోవైపు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సుదీర్ఘకాలం తెలుగుదేశం పార్టీలో పనిచేసిన రేవంత్ రెడ్డి.. దేవినేని ఉమాతో సన్నిహితంగా ఉండేవారు.. ఆ తర్వాత పార్టీ మారి.. తెలంగాణ సీఎం అయినా.. వారి మధ్య స్నేహ బంధం కొనసాగుతోంది.. దీంతో, మిత్రుడి ఆహ్వానం మేరకు ఆయన కుమారుడి వివాహానికి హాజరుకాబోతున్నారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. ఇక, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా ఈ వివాహానికి హాజరు అయ్యే అవకాశం ఉండడంతో.. పెళ్లి వేడుకలో రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు కలుసుకునే అవకాశం లేకపోలేదు..

# దేశానికి రోల్ మోడల్‌గా భూ భారతి

-

వరంగల్,ఏప్రిల్29( దేశానికి రోల్ మోడల్‌గా భూ భారతి నిలుస్తుందని రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కార మార్గం చూపాలన్న సంకల్పంతో ప్రభుత్వం భూ భారతి రెవెన్యూ చట్టాన్ని తెచ్చిందని అన్నారు. ఈ చట్టం రైతులకు శ్రీరామరక్ష అని అన్నారు. భూ భారతి 2025 చట్టంపై మంగళవారం వరంగల్ నగరంలోని నాని గార్డెన్స్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సభ ప్రారంభానికి ముందు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. అనంతరం భూ భారతి చట్టంపై ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. చట్టంలోని అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించి అందులోని అంశాలను జిల్లా కలెక్టర్ వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ధరణి వల్ల రైతుల వారసత్వంగా వచ్చే భూమిని అనుభవించలేక అనేక సమస్యలు ఏర్పడ్డాయని, వాటి చిక్కుముడి విప్పడానికే భూ భారతి దోహదపడుతుందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండంచల వ్యవస్థను తీసుకువచ్చినట్లు- తెలిపారు. సభలో రైతులు కొంగరి భాస్కరరావు, విజయ్ కుమార్, గోపాల రాధాకృష్ణ సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుని పరిష్కరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. భూ భారతి చట్టం ప్రజలకు అందినప్పుడు దానికి సార్ధకత చేకూరుతుందని, అందుకు అధికారులు నిబద్ధతతో పనిచేయాలన్నారు. రికార్డుల్లో తప్పుల సవరణ, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, భూముల సర్వే, మ్యాప్ తయారీ , పెండింగ్ సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో అధికారులు నిజాయితీగా పనిచేయాలని, లేకుంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వరంగల్ నగర పరిధిలోని 32వ డివిజన్ బిఆర్‌నగర్‌లో మంగళవారం సన్నబియ్యం లబ్ధిదారుడు సింగబోయిన అనిల్ కుమార్ ఎల్లమ్మ ఇంట్లో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, ఎంఎల్ఎ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, బల్దియా కమిషనర్ అశ్విని థానాజీ వాకడే భోజనం చేశారు. లబ్ధిదారులు అందించిన ఆతిథ్యానికి ముగ్ధులైన మంత్రులు అన్నదాత సుఖీభవ అంటూ కుటుంబ సభ్యులను శాలువతో సత్కరించి, నజరానా అందజేశారు.

# తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్

హైదరాబాద్,ఏప్రిల్29( తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగింది. ఉద్యోగుల డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో మే 7వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేయాలని ఆర్టీసీ కార్మిక సంఘాలు నిర్ణయించాయి. ఈ సందర్బంగా సమ్మె సంబంధించిన పోస్టర్ ను ఆర్టీసీ కార్మిక జేఏసీ ఆవిష్కరించింది. మే డే స్పూర్తితో ఆర్టిసి సమ్మెకు సిద్దం అయ్యింది. ప్రభుత్వం స్పందించి సమస్యల నివారణకు చర్యలు చేపట్టాలని, మా న్యాయమైన డిమాండ్ ల పై స్పందించాలని జేఏసీ నాయకులూ అన్నారు. ఇక సమ్మెకు ముందు ఆర్టిసి కార్మికులు మే 5 న కార్మిక కవాతు చేపడుతున్నామని, ఆర్టీసీ కళ్యాణ మండపం నుండి బస్సు భవన్ వరకు సమ్మెకు మద్దతుగా ఆర్టీసీ యూనిఫారంలో కవాతు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఇకపోతే, కొన్ని ఆర్టీసీ కార్మికుల సంఘాలు జేఏసీలోకి వస్తామని, మళ్లీ యాజమాన్యాలకు మద్దతుగా మాతో కలవడం లేదని.. యూనియన్ లకు అతీతంగా అందరూ సమ్మెకు కలిసి రావాలని పిలుపు ఇచ్చారు. ఆర్టీసీ విలీనాన్ని సీఎం చేపట్టాలని, ప్రజాపాలన చేయాలని కోరుతున్నట్లు- వారు పేర్కొన్నారు. ప్రైవేటీకరణ మూలమైన ఎలక్ట్రిక్ బస్సు లను ఆర్టీసీ యాజమాన్యం కొని నడపాలని, 2021 వేతన సవరణ చేపట్టాలని వారు కోరారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఆర్టిసి కార్మికులకు ఉద్యోగులకు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. 16 వేల మంది రిటైర్ అయిన ఖాళీలను భర్తీ చేయాలని ఈ సందర్బంగా వారు డిమాండ్ చేసారు.

# మిస్ వరల్డ్ పోటీలకు పటిష్ట ఏర్పాట్లు

హైదరాబాద్ వేదికగా 72వ మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయి. ఇవి మే 7వ తేదీ నుంచి జూన్ 2వ తేదీ వరకు జరగనున్నాయి. వేర్వేరు వేదికలపై వేర్వేరు థీమ్‌లతో వీటిని చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించారు.దేశ,విదేశాల నుంచి మిస్ వరల్డ్ పోటీ-ల్లో పాల్గొనేందుకు అతిథులు మే 6, 7 తేదీల్లో హైదరాబాద్ తరలిరానున్నారు. మే 10వ తేదీన గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ పోటీ-లు ప్రారంభమవుతున్నాయి. మే 12వ తేదీన బుద్ధభవన్‌లో అందాల భామలతో అధ్యాత్మిక పర్యటన ఏర్పాటు- చేశారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్, హదరాబాద్‌లలో హెరిటేజ్ వాక్‌లు ఏర్పాటు- చేశారు. ఇక మే 13వ తేదీన చౌమహల్లా ప్యాలెస్‌లో సుందరాంగులు, అతిథులకు వెలకం డిన్నర్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# రెండు కార్లు ఎదురెదురుగా ఢీ

## ఒకరు మృతి..పలువురికి గాయాలు

భద్రాచలం,ఏప్రిల్29

రెండు కార్లు ఎదురెదురుగా అతి వేగంతో ఢీకొన్న ప్రమాదంలో ఆరుగురికి గాయాలు కాగా వారిలో ఒకరు మృతి చెందారు. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండలంలో మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..దక్షిణ కొరియా నుండి ఇండియా పర్యటనలో భాగంగా భద్రాచలం పరిసర ప్రాంతాలు సందర్శించేందుకు ముగ్గురు వ్యక్తులు ఒక గైడును వెంట బెట్టు-కొని కారులో భద్రాచలంనకు బయలుదేరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆళ్లపల్లి మండలానికి చెందిన వానపాకుల సాంబశివరావు హైదరాబాద్‌లో డ్రైవర్‌గా పనిచేస్తూ, నాలుగు రోజుల క్రితం బూర్గంపాడు మండలం, వేలేరులోని తమ బంధువుల ఇంట శుభకార్యానికి వచ్చాడు. అనంతరం తన భార్య శ్రీలత, మరదలు సంధ్య లతో కలిసి కారులో హైదరాబాద్ బయలుదేరాడు. అదే సమయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా సరిహద్దు గ్రామమైన వినోభానగర్ సమీపంలో రెండు కార్లు అతివేగంతో ఎదురెదురుగా బలంగా ఢీకొన్నాయి. దీంతో రెండు కార్లు నుజ్జునుజ్జు అయ్యాయి. రెండు కార్లలో ప్రయాణిస్తున్న ఏడుగురికి గాయాలయ్యాయి. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీస్‌లు అందించిన సమాచారం మేరకు 108 వాహనాలు సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడి నుండి గాయపడిన దక్షిణ కొరియా వాసులు ఖమ్మంలోని సురక్ష హాస్పిటల్‌లో తక్షణ వైద్యం పొందుతుండగా, తీవ్రంగా గాయపడిన వానపాకుల సాంబశివరావు కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బిజెపి, కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలు

హైదరాబాద్,ఏప్రిల్29(ఆర్ఎన్ఎ): కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ ఇచ్చిన నివేదిక మీద నీటిపారుదల శాఖమంత్రి ఉత్తమ్ మాట్లాడినవన్నీ అబద్ధాలేనని భారాస నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. మేడిగడ్డలో అవినీతి జరిగిందని ఎన్డీఎస్ఏ ఎక్కడా చెప్పలేదన్నారు. రాష్ట్రమంతటా బీఆర్ఎస్ రజతోత్సవ సభ, కేసీఆర్ ప్రసంగంపై చర్చ జరుగుతోందనే అక్కసుతో ప్రజల దృష్టి మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. ఎన్డీఎస్ఏ ఎన్డీయే ప్రభుత్వ జేబు సంస్థగామారిందని హరీశ్‌రావు ఆక్షేపించారు.

కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదికపై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌పై హరీశ్‌రావు స్పందించారు. ఈ సందర్భంగా పలువురు నేతలతో కలిసి ఆయన తెలంగాణ భవన్‌లో

మీడియాతో మాట్లాడారు. జాతీయ డ్యామ్ సేఫ్టీ చట్టాన్ని కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించింది. కొడంగల్ నారాయణపేట ఎత్తిపోతలకు డీపీఆర్ ఉందా? డీపీఆర్ లేకుండానే కొడంగల్ ఎత్తిపోతల పనులు ప్రారంభించారు. పోలవరంలో డయాఫ్రమ్ వాల్ కొట్టు-కుపోతే ఎన్డీఎస్ఏ ఎందుకు మాట్లాడలేదు? పోలవరానికి ఎందుకు పోలేదు? ఎందుకు నివేదిక ఇవ్వలేదు? ఎన్డీఎస్ఏ అనేది ఎన్డీయే ప్రభుత్వ జేబు సంస్థగా మారింది. కాంగ్రెస్, భాజపా కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు

# ఆదివాసీల ప్రయోజనాలకు విఘాతం కలిగించొద్దు

అక్కడ ఆదివాసీలకు ప్రత్యేక హక్కులుంటాయన్నారు. ఆదివాసి ప్రాంతాల్లో ప్రత్యేక పరిపాలన విధానాలు ఉంటాయని చెప్పుకొచ్చారు. అందుకే ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి వారి శాంతియుత జీవన విధానానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వాలు రాజ్యాంగానికి లోబడే వ్యవహరించాలని సూచించారు. బల ప్రయోగంతో కాకుండా, చర్చల ద్వారా సమస్య పరిష్కారం జరిగేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాలని ఆదివాసి బిడ్డగా కోరుకుంటు-న్నానని తెలిపారు. ఆదివాసీల హక్కులను ఎవరూ కాలరాయవద్దన్నారు. ఆ జాతి బిడ్డగా ఆదివాసులకు అండగా నిలుస్తానని స్పష్టం చేశారు. ఆపరేషన్ కగార్‌తో ఆదివాసీలు తీవ్ర భయాందోళనతో ఉన్నారన్నారు. మావోయిస్టుల శాంతి చర్చల ప్రతిపాదనకు కేంద్రం సానుకూలంగా స్పందించాలని కోరారు. రెండు వైపుల ప్రాణ నష్ట నివారణకు శాంతి చర్చలు మార్గం చూపుతాయని అన్నారు. కాగా.. మంత్రి సీతక్కను పీఎస్ కమిటీ- బృందం కలిసింది. కాగా.. తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రెగుట్టలపై ఎనిమిదవ రోజు భద్రతా బలగాల కుంబింగ్ కొనసాగుతోంది. హెలికాప్టర్ ద్వారా కర్రెగుట్టలపైకి భారీగా బలగాలు చేరుకుంటున్నాయి. కర్రెగుట్టలపై తాత్కాలిక బేస్ క్యాంపు ఏర్పాటు- చేస్తున్నట్లు- సమాచారం. బేస్ క్యాంప్ కోసమే బలగాలు, ఆయుధ సామాగ్రిని హెలికాప్టర్ ద్వారా భద్రతా బలగాలు తరలిస్తున్నాయి. ఆపరేషన్ కర్రెగుట్టలపై కేంద్రం ప్రభుత్వం వెనక్కి తగ్గడం లేదు. ఛత్తీస్‌గఢ్, కేంద్ర ప్రభుత్వాల సమన్వయంతో కేంద్ర బలగాలు, ఛత్తీస్‌గఢ్ బలగాలు గత వారం రోజులుగా కూంబింగ్ కొనసాగుతోంది. ఆపరేషన్ కర్రెగుట్టలు నిలిపివేయాలని ఓ వైపు ప్రజాసంఘాలు, పౌరహక్కుల నేతలు డిమాండ్ చేస్తున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోని పరిస్థితి. అటు- మావోయిస్టులు కూడా ఇప్పటికే మూడు నాలుగు సార్లు లేఖలు రాసినప్పటికీ కేంద్రం మాత్రం వెనక్కి తగ్గడం లేదు. అంతేకాకుండా కర్రెగుట్టలపై బేస్ క్యాంప్‌ను ఏర్పాటు- చేస్తున్నట్లు- తెలుస్తోంది. ఈరోజు ఒక్కరోజే వెంకటాపురం సీఆర్పీఎఫ్ క్యాంపు నుంచి కర్రెగుట్టలపైకి రెండు హెలికాప్టర్లు నాలుగు సార్లు అక్కడకు వెళ్లి బలగాలు, మందుగుండు సామాగ్రిని తరలించాయి. ఇటీ-వల వడదెబ్బ కారణంగా 40 మంది జవాన్లు వెనక్కి వచ్చినప్పటికీ రెట్టింపు సంఖ్యలో బలగాలను చేరవేస్తూ కూంబింగ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు.

# సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నాం

ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత సాయుధ బలగాల శక్తి సామర్థ్యాలపై తనకు పూర్తి విశ్వాసం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించడమే జాతీయ సంకల్పమని ప్రధాని పునరుద్ఘాటించారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా, ఉగ్రవాదాన్ని అణచివేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడానికి భారత సైన్యానికి పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నట్లు ఆయన ప్రకటించారు. పహల్గామ్ దాడికి పాల్పడిన వారికి తగిన రీతిలో గట్టి బదులిస్తామని కూడా ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

**కేంద్ర హెూంమంత్రిత్వ శాఖ కార్యాలయంలోనూ..**

ఇదిలా ఉండగా, ఇదే అంశంపై కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ కార్యాలయంలోనూ మంగళవారం సాయంత్రం మరో ఉన్నతస్థాయి సమావేశం జరిగింది.

కేంద్ర హెూం శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో వివిధ కేంద్ర సాయుధ పోలీసు బలగాల (సీఏపీఎఫ్) డైరెక్టర్ జనరల్స్ పాల్గొన్నారు. బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్), సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్), సహస్ర సీమ బల్ (ఎస్-ఎస్‌బీ), ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటీబీపీ), నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (ఎన్ఎస్‌జీ), అస్సాం రైఫిల్స్ డీజీలు ఇందులో పాల్గొని, పహల్గామ్ దాడి అనంతర చర్యలు, భద్రతా ఏర్పాట్లపై సమీక్ష జరిపినట్లు తెలుస్తోంది.

# మరోమారు నగరంలో డ్రగ్స్ కలకలం

హైదరాబాద్,ఏప్రిల్29

):డ్రగ్స్ యువత జీవితాలను చిత్తు చేస్తోంది. మాదకద్రవ్యాల కట్టడికి ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ పూర్తిస్థాయిలో అడ్డుకట్ట పడడం లేదు. హైదరాబాద్ లో మరోసారి డ్రగ్స్ కలకలం రేపింది. నార్కొటిక్ ఎన్ఫోర్స్మెంట్ వింగ్, నల్లకుంటా పోలీసులు జాయింట్ ఆపరేషన్ లో భారీగా డ్రగ్స్ పట్టు-బడ్డాయి. రూ.1.40కోట్ల విలువైన డ్రగ్స్, గంజాయి స్వాధీనం చేసుకున్నారు అధికారులు. నగర అడిషనల్ సీపీ విశ్వప్రసాద్ దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు..హైదరాబాద్ నార్కొటిక్ ఎన్ఫోర్స్మెంట్ వింగ్,నల్లకుంటా పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించారని తెలిపారు. వినియోగదారులు పేడ్లర్లుగా మారుతున్నారన్నారు. నల్లకుంటలో దాడులు నిర్వహించి డ్రగ్ పేడ్లర్ హర్షవర్ధన్, సప్లయ్ కం పేడ్లర్ శ్రీనివాస రాహుల్ లోకల్ పేడ్లర్స్ అభిషేక్, దవల్ ని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. డార్క్ వెబ్ ద్వారా పరిచయాలు పెంచుకుని పేడ్లర్ గా అభిషేక్ మారాడని వెల్లడించారు. హర్షవర్ధన్ ప్రధాన అంతర్రాష్ట్ర పెడ్లర్ అని తెలిపారు. 1380 గ్రాముల హైడ్రోపోనిక్ గంజా( ఓజి కుష్), 44రాఉ బోల్ట్స్, 10వేల రూపాయలు క్యాష్, 6మొబైల్స్, 2ద్విచక్ర వాహనాలు, పార్కింగ్ మెటీ-రియల్స్ సీజ్ చేసామని తెలిపారు. మొత్తం పట్టు-బడ్డ డ్రగ్ వాల్యూ 1.40కోట్లు- ఉంటుందని వెల్లడించారు. స్నాప్ చాట్, వివిధ యాప్స్ ద్వారా డ్రగ్స్ అమ్మకాలు చేస్తున్నారు. చదువుకున్న యువత ఎక్కువగా మత్తుపదార్ధాలకు అలవాటు- పడుతున్నారు.. పిల్లలపై తల్లిదండ్రులు దృష్టిసారించాలన్నారు. మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతున్నాం.. పోలీసులు కంట్రోల్ చేస్తున్నారు.. నిందితుడు హర్షవర్ధన్ ఒక్కో రోజే 10లక్షలు, మిగతా రోజుల్లో లక్షల్లో ట్రాన్సక్షన్ యాప్ ద్వారా బదిలీ చేసాడు.. డిటిడిసి కొరియర్ ద్వారా డ్రగ్స్ సప్లయ్ చేస్తున్నారు.. ఇందులో హవాలా ఆపరేటర్స్, క్రిప్÷-టో కరెన్సీ ప్రమేయం ఉంది. నిందితుడు హర్షవర్ధన్ శ్రీవాస్తవ జబల్పూర్, మధ్యప్రదేశ్ లో ఉంటాడు.. డబ్బు అవసరమయ్యే వ్యాపారాన్ని ప్రారంభించాడు.. సులభంగా డబ్బు సంపాదించాలని టార్గెట్ పెట్టు-కున్నాడు.. ।ష కమ్యూనిటీ- ద్వారా డ్రగ్‌ని ఎలా సేకరించాలి సరఫరా చేయాలో నేర్చుకున్నాడు అని సీపీ తెలిపారు.

# సంపాదకీయం

## పాక్‌ను కోలుకోకుండా దెబ్బకొట్టాలి !

మంగళవారం 29-4-2025

ముల్లును ముల్లుతోనే తీయాలి. కుక్కకాటుకు చెప్పుదెబ్బ అన్నట్లుగా ఉండాలి. పాక్ ఏర్పడడమే మత ఛాందసవాందతో ఏర్పడింది. తాము భారత్‌ను చీల్చి ఏర్పడ్డామన్న జ్ఞానం వారిలో లేదు. అలాగే భారత్ భిక్షతో దేశంగా ఏర్పడ్డామన్న కృతజ్ఞత బంగ్లాదేశీయులకు లేదు. ఈ రెండు దేశాల్లో మిగిలిన అరకొర హిందువులను తన్ని తరిమేయడం..కశ్మీర్ సహా భారత్‌లో చిచ్చుపెట్టడం వీరి లక్ష్యంగా ఉంది. అది ఎప్పుడో రుజువయ్యింది. మనం శాంతి వచనాలు పలుకుతూ పోతే సమస్య పరిష్కారంకాదు. భారత్‌తో పెట్టుకుంటే అంతే సంగతులు అన్న విధంగా మన జవాబు ఉండాలి. రష్యా ఉక్రెయిన్‌పై దాడిచేసింది. ఇజ్రాయిల్ పాలస్తీనాపై దాడులు చేస్తూనే ఉంది. ఇలాంటి దెబ్బలు మనం కూడా కొట్టగలగాలి. నష్టం కలిగినా ఫర్వాలేదు. దేశాన్ని పటిష్టం చేసే క్రమంలో మనమంతా త్యాగాలకు సిద్ధపడాలి. ఈ దేశాన్ని వందలాది ఏళ్లుగా ఎందరో దాడులు చేసి ధ్వంసం చేశారు. మనలను బానిసలుగా మార్చారు. ఇవన్నీ మనకు గుణపాఠం కావాలి. ఇంకా దాడులను తట్టుకుంటూ పోదాం అన్న పద్దతి మాత్రం మంచిది కాదు. పహల్గాం దాడి జరిగి వారం రోజులు అవుతోంది. పాక్ నుంచి శిక్షణ పొందిన ముష్కరులే దాడికి కారణమని తేలింది. ముంబై దాడులు కావచ్చు..పుల్వామా దాడి కావచ్చు...పహల్గామ్ కావచ్చు.. అన్నీ పాక్ కుతంత్రాల వల్లనే జరిగిన ఘటనలు. అయినా దాయాది దేశానికి బుద్ధి రావడం లేదు. పహల్గాం దాడిలో పాల్గొన్న నలుగురు ఉగ్రవాదుల్లో ఒకడైన హషీమ్ మూసా పాక్ సైన్యంలో మాజీ పారా కమాండో అని దర్యాప్తులో తేలింది. దీనిని బట్టి పాక్ సైన్యంలో పనిచేసిన వారు ఆ తరవాత ఎలా ఉగ్రవాదులుగా మారుతున్నారో గమనించాలి. ప్రస్తుతం అతడు కరుడుగట్టిన టెర్రరిస్టుగా మారినట్లు దర్యాప్తు బృందాలు పేర్కొన్నాయి. పాక్‌కు చెందిన లష్కరే తోయిబాతో కలిసి అతడు పని చేస్తున్నట్లు వెల్లడించాయి. ఆ సంస్థ మాస్టర్ మైండ్లే అతడిని కశ్మీర్‌కు పంపినట్లు- పేర్కొన్నాయి. ఇప్పటికే భారత సైన్యం ఉగ్రవాదులకు అనుకూలంగా పని చేస్తున్నారన్న అనుమానంతో వందల మంది స్థానికులను అదుపులోకి తీసుకొంది. వీరిలో 15 మంది ఉగ్రవాద ఓవర్ గ్రౌండ్ వర్కర్స్, మూసాకు ఉన్న సైనిక నేపథ్యాన్ని ధ్రువీకరించారని అధికారులు వెల్లడించారు. అతడు పాక్ స్పెషల్ సర్వీస్ గ్రూప్ నుంచి లష్కరేలోకి సహాయకారిగా వచ్చినట్లు తెలుస్తోందని సైన్యం ధృవీకరించింది. ఇంతకన్నా ఆధారాలు ఇక అవసరం లేదు. కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ ఎత్తేసిన తరవాత అక్కడ శాంతి నెలకొనడమే గాకుండా స్థానికులకు ఉపాధి దక్కుతోంది. పర్యాటకం పెరిగింది. అక్కడి యువతలో కూడా మార్పు వచ్చింది. వారంతా జనజీవన స్రవంతిలో కలిసి పోతున్నారు. దీనిని విచ్ఛిన్నం చేసే పన్నాగమే ఉగ్రదాడి అని తేలింది. కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఘటన అమానవీయమైనదే కాదు.... మనిషన్నవాడు చేసే పని కాదు. ఇది కేవలం రాక్షస జాతి మాత్రమే చేస్తుంది. పాక్ పెంచి పోషిస్తున్న రాక్షసులు భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఇందుకుమనం కూడా సన్నద్ధం కావాలి. మరణించిన వారి ఆత్మకు శాంతి జరగాలి. ఉగ్రమూకలను చీల్చి చెండాడం ద్వారా మన సత్తా చాటాలి. అలాగే కాశ్మీర్‌లో ఉంటూ...ఉగ్రమూకలను పెంచి పోషిస్తున్న కొందరు పాక్ సానుభూతిపరులను కూడా గుర్తించి కఠినంగా శిక్షించాలి. వారిని కూడా ఉగ్రదాడులకు బాధ్యులను చేయాలి. భూతల స్వర్గంగా భావిస్తున్న కశ్మీర్‌ను చూడాలని వెళ్లిన పర్యాటకులను హతమార్చిన ఘటనను ఇప్పటికీ భారతీయులు జీర్ణించుకోలేక పోతున్నారు. ఈ నరమేధాన్ని ప్రపంచ దేశాలు అన్నీ తీవ్రంగా నిరసించాయి. కేంద్ర ప్రభుత్వం ఇందుకు తగిన విధంగానే ప్రతిస్పందించింది. ఈ దుర్ఘటనకు కారణమైన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టిఆర్‌ఎఫ్)ను, దానికి సహకారం అందించిన లష్కర్ ఎ తోయిబాను, దీనికి వెన్నుదన్నుగా ఉన్నదను

కుంటున్న పాకిస్థాన్‌ను లక్షంగా చేసుకొని తక్షణ చర్యలు చేపట్టింది. తక్షణమే రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను రద్దు చేయడం, నీటి ఒప్పందాలను వెనక్కు తీసుకోవడంతోపాటు ఇంకా అనేక చర్యలు చేపట్టింది. సరిహద్దులను మూసివేయడం కూడా వెంటనే అమలు చేశారు. అదే విధంగా దాడికి బాధ్యులైన వారి లక్షంగా గాలింపు ముమ్మరం చేశారు. ఇవన్నీ ఊహించినవే అయినా సరిపోవని గుర్తించాలి. ప్రజల్లో వస్తున్న తీవ్ర నిరసన కారణంగా దాడులకు తక్షణ చర్యలు ఉండాలి. ఇప్పటికే కాశ్మీర్‌లో వేలాదిమంది పౌరులు, సైనికులు నేలకొరిగారు. వేలాదిమందిని హత్యలు చేశాలరు. లక్షల మందిని మత మార్పిళ్లు చేశారు. ఇవన్నీ గమనించిన తరవాతనే కేంద్రం 2019లో 370 ఆర్టికల్ రద్దు చేసి కశ్మీర్ స్వయం ప్రతిపత్తిని ఎత్తేసింది. దీంతో సాధారణస్థితికి వచ్చి కాశ్మీర్ పర్యాటకంగా మళ్లీ చిగురించింది. దీనిని జీర్ణించుకోలేని పాక్ పాపాల భైరవులు దాడులకు తెగించారు. ఈ క్రమంలో అసవరమైతే యుద్ధం దాకా కూడా భారత ప్రభుత్వం వెళ్లవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ క్రమంలో ఇక పాక్‌ను ఎంతమాత్రం నమ్మరాదు. పాముకు పాలుపోసి పెంచినట్లుగా మన గత పాలకులు పాక్ పాలకులకు చేయూతను ఇచ్చారు. అందువల్ల మనం ఎంతమాత్రం ఉపేక్షించరాదు. కష్టమైనా, నష్టమైనా దేశాన్ని ఏకతాటిపైకి తీసుకుని రావాలి. రాజకీయపార్టీలు కూడా విభేదాలు పక్కన పెట్టి పాక్‌కు గుణపాఠం చెప్పే ప్రయత్నాలకు బేషరతు మద్దతు పలకాలి. అలాగే పాక్ ఉనికినే ప్రశ్నార్థకం చేసేలా ప్రతీకార చర్యలు ఉండాలి. అప్పుడే భారత్‌కు శాంతి. గత కొన్నేళ్లుగా మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరుతుంది.

## మతం పేరుతో చంపేస్తుంటే

# చూస్తూఊరుకోవాలా ?

**కాశ్మీర్ ఘటన క్షమించరాని నేరం**
**ఉగ్రవాదులపై కనికరం చూపాల్సిన అవసరం లేదు**
**మధుసూధన్ రావు కుటుంబానికి 50 లక్షల సాయం**
**మృతులకు జనసేన పక్షాన సంతాపం**
**కఠిన చర్యలే మందు అన్న పవన్ కళ్యాణ్**

మంగళగిరి,ఏప్రిల్29

కశ్మీర్‌లో రాష్ట్రపతి పాలన ఉన్నంత వరకు ప్రశాంతంగా ఉందని.. అధికారం రాష్ట్రం చేతిలోకి వెళ్లగానే ఊచకోత ఘటన జరిగిందని జనసేనాని, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఇంత దారుణానికి ఒడిగట్టిన ఉగ్రవాదులపై కనికరం చూపాల్సిన అవసరం లేదన్నారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించాల్సంఇదేనని, అందుకు ఎంతటి కఠినమైన చర్యనైనా తీసుకోవాల్సిందేనని కోరారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలన్నారు. దేశమంతా ఏకమవ్వాల్సిన సమయం ఆసన్నమైందని వెల్లడించారు. జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడిలో అమరులకు జనసేన సంతాపం ప్రకటించింది. మంగళగిరిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్,ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మృతులకు సంతాపం తెలియజేస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఉగ్రదాడి మృతులకు డిప్యూటీ- సీఎం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. అమాయకులను అత్యంత దారుణంగా చంపారన్నారు. ఉగ్రదాడి ఘటన దేశం మొత్తాన్ని కుదిపేసిందని.. పహల్గామ్ ప్రకంపనలు దేశమంతా వ్యాపించాయని తెలిపారు. షికారుకు వచ్చినట్లు- వచ్చి పర్యాటకులను వేటాడారని.. ఐడీ కార్డులు అడిగి హిందువా, ముస్లింవా అని అడిగి మరీ అత్యంత క్రూరంగా అమాయకుల ప్రాణాలు తీశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సరిహద్దు భద్రత అత్యంత అవసరమన్నారు. నిరాయుధులతో యుద్ధం చేయకూడదని తెలిపారు. ఎంతో నమ్మకంతోనే కశ్మీర్ పర్యటనకు వెళ్లారన్నారు. లక్షలాదిమంది కశ్మీరీ పండిట్లు వలస వెళ్లిపోయారని తెలిపారు. అప్పటి నుంచి కశ్మీర్ మండుతూనే ఉందన్నారు. కశ్మీర్ భారత్‌లో భాగమే.. ఎప్పటికీ అంతే అని స్పష్టం చేశారు. భారత్‌లో ఉంటూ కొందరు పాకిస్థాన్‌కు మద్దతుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పాకిస్థాన్‌పై ప్రేమ ఉన్నవారు ఆ దేశం వెళ్లిపోవచ్చని అన్నారు. మతం అడిగి చంపేశారని ప్రత్యక్ష సాక్షులు చెబుతుంటే నమ్మరెందుకని ప్రశ్నించారు. అతిమంచితనం కూడా మంచిది కాదని అభిప్రాయపడ్డారు. కాల్చుకుంటూ పోతే చూస్తూ ఊరుకోవాలా.. అతి సహనం కూడా ప్రమాదకరమన్నారు. పాకిస్థాన్‌ను మూడు సార్లు ఓడించామని గుర్తుచేశారు. జనసేన ఉన్నది తెలుగు రాష్ట్రాల్లోనే.. కానీ మాది జాతీయ విధానమని చెప్పుకొచ్చారు. ఉగ్రవాదులను ఎదుర్కోవాలంటే ధైర్యంతో కూడుకున్న పని అని అన్నారు. హిందువులకు ఉన్నది ఒక్కటే దేశమని.. ఇక్కడ కూడా హిందువులనే టార్గెట్ చేస్తే ఎక్కడికి పోవాలని అన్నారు. హత్య చేసి మోదీకి చెప్పుకోండి అన్నారని.. పర్యాటకులు చెబుతున్నారని తెలిపారు.

ఉగ్రదాడిలో చనిపోయిన మధుసూదన్ కుటుంబానికి పరిహారం ప్రకటించారు పవన్. జనసేన పక్షాన మదుసూదన్ కుటుంబానికి యాభై లక్షలను ప్రకటించారు. అతని కుటుంబానికి జనసేన పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. 'మనం ఏదొక రూపంలో ప్రాణాలు కోల్పోతాం. అది దేశంకోసం అయితే... మన మరణానికి ఒక అర్థం ఉంటుంది. మదుసూదన్ కుటుంబం ఆ పరిస్థితి నుంచి బయటకు రావడం చాలా కష్టం. ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వారందరికి జనసేన పక్షాన నివాళి అర్పిస్తున్నాం' అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## తిరుపతి మంగళంలో దారుణం

**భవనంపై నుంచి పడి ముగ్గురు కార్మికుల దుర్మరణం**


తిరుపతి,ఏప్రిల్29

నిర్మాణంలో ఉన్న భవనంపై నుండి ప్రమాదవశాత్తూ పడి ముగ్గురు కార్మికులు మృతి చెందిన ఘటన మంగళవారం తిరుపతి జిల్లాలో జరిగింది. మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామపంచాయతీ తుడా క్వార్టర్స్ హెచ్ఐజి ఫ్లాట్ నెంబర్ 63 లో 5 అంతస్తుల భవన నిర్మాణం జరుగుతుంది. భవన యజమాని అండాలయ్య జిపిఎస్ జీ ప్లస్ 3 కి అనుమతి తీసుకొని 5 అంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నారు. ఉదయం నలుగురు మేస్త్రీలు భవనం 5వ అంతస్తు గోడకు పూత పని చేయడానికి వేసుకున్న బెడ్ కర్ర విరిగిపోవడంతో ఈ ప్రమాదం జరిగి ముగ్గురు కార్మికులు కిందికి పడిపోయి మరణించారు. విషయం తెలుసుకున్న తిరుపతి రూరల్ డిఎస్పి, ఆర్డీవో రామ్మోహన్, తిరుపతి అర్బన్ తాసిల్దార్ భాగ్యలక్ష్మి, సిఐ సునీల్ కుమార్, సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. చనిపోయిన ముగ్గురు కార్మికులు ఒంగోలుకు చెందిన వసంత్ (40), ఒంగోలు శీను (38), పెళ్ళకూరు మండలం, అక్క గారి పేట గ్రామం కు చెందిన బోటతొట్టి శ్రీనివాసులు (38) గా గుర్తించారు. 108 సిబ్బంది సంఘటనా స్థలానికి వచ్చి కిందపడిన కార్మికులను పరిశీలించి వారు మృతి చెందినట్లు-గా నిర్ధారించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## నేడు అక్షయతృతీయ పుణ్యతిథి

తిరుమల,ఏప్రిల్29 ):

అక్షయమంటే క్షయం కానిది. ఈ రోజు అంటే బుధవారం అక్షయ తృతీయ హిందువులకు చాలా ప్రత్యేకమైన, పవిత్రమైన రోజు. ఈ పండుగను ప్రతి సంవత్సరం వైశాఖ మాసంలో శుక్ల పక్షం మూడో రోజు వస్తుంది. ఈ ఏడాది ఏప్రిల్ 30న వచ్చింది.అక్షయ తృతీయ రోజున వివాహం, గృహప్రవేశం, కొత్త వ్యాపారం లాంటి శుభ కార్యక్రమాలు ప్రారంభించడానికి, దానధర్మాలు చేయడానికి ఉత్తమమైనదిగా పరిగణిస్తాయ. అక్షతయ తృతీయరోజున చేసే అన్ని మంచి పనులు శాశ్వత ప్రభావాన్ని చూపుతాయి. పురాణాల ప్రకారం ఈ రోజునే శ్రీ మహావిష్ణువు లక్ష్మీదేవిని పెళ్లాడాడని ప్రతీతి. పరమశివుడు కుబేరుడిని సంపదలకు సంరక్షకుడిగా నియమించాడు. ఇక, అక్షయ తృతీయ రోజు కేవలం మతపరంగానే ముఖ్యమైనది కాదు. జీవితంలో ఆనందం, శ్రేయస్సు, విజయాన్ని పొందడానికి గొప్ప అవకాశాన్ని కూడా ఇస్తుందని పండితులు చెబుతారు. అయితే, లక్ష్మీదేవి కటాక్షం దక్కాలంటే ఆమెకు ఇష్టమైన మంచి పనులనే చేయాలి. అక్షయ తృతీయ నాడు విష్ణువు, లక్ష్మీ దేవికి ఆచారం ప్రకారం పూజించాలి. అక్షయ తృతీయ రోజున చేసే దానానికి చాలా ప్రాముఖ్యత ఉంది. ఆహారం, బట్టలు, బంగారం, ఆవు, గొడుగు మొదలైన వాటిని దానం చేస్తే చాలా శుభప్రదం అంటారు. చేపట్టిన పనులు విజయవంతమై




ఫలవంతమైనదిగా జీవితంలో ఆనందం, శ్రేయస్సు పెరుగుతుందని నమ్ముతారు. అక్షయ తృతీయ రోజున ఏదైనా కొత్త పని చేయడాన్ని శుభప్రదంగా భావిస్తారు. కొత్తగా ఆస్తి లేదా ఇంకేదైనా కొనేందుకు, ఎక్కడైనా పెట్టుబడి పెట్టేందుకు అక్షయ తృతీయ అనుకూలమైన రోజుగా భావిస్తారు.ఈ రోజున బంగారం, వెండి, వాహనం, ఇల్లు లేదా భూమిని కొంటే శుభం కలిగి అదృష్టం నడిచొస్తుందని భావిస్తారు. అందుకే అక్షయ తృతీయ రోజు బంగారం కొనడం ఓ సెటిమెంట్‌గా భావిస్తారు.

# నలుగురు ముష్కరుల్లో ఒకడి గుర్తింపు

**షహిమ్ మూసా పారా కమెండాగా గుర్తింపు**
**లష్కరే తోయిబాతో చేతులు కలిపి దాడికికుట్ర**
**మిర్ని దాడులు జరగకుండా అప్రమత్తం అయిన సైన్యం**

న్యూఢిల్లీ,ఏప్రిల్29 :

పహల్గాం దాడిలో పాల్గొన్న నలుగురు ఉగ్రవాదుల్లో ఒకడైన హషీమ్ మూసా పాక్ సైన్యంలో మాజీ పారా కమాండో అని దర్యాప్తులో తేలింది. దీంతో పాక్ సైన్యం కనుసన్నల్లోనే దాడులు జరుగుతున్నాయని రుజువయ్యింది. ప్రస్తుతం అతడు కరుడుగట్టిన టెర్రరిస్టుగా మారినట్లు దర్యాప్తు బృందాలు పేర్కొన్నాయి. పాక్‌కు చెందిన లష్కరే తోయిబాతో కలిసి అతడు పని చేస్తున్నట్లు వెల్లడించాయి. ఆ సంస్థ మాస్టర్ మైండ్లే అతడిని కశ్మీర్‌కు పంపినట్లు పేర్కొన్నాయి. ఉగ్రవాదులకు అనుకూలంగా పని చేస్తున్నారన్న అనుమానంతో వందల మంది స్థానికులను ఇప్పటికే భారత సైన్యం అదుపులోకి తీసుకొంది. వీరిలో 15 మంది ఉగ్రవాద ఓవర్ గ్రౌండ్ వర్కర్స్, మూసాకు ఉన్న సైనిక నేపథ్యాన్ని ధ్రువీకరించారని అధికారులు వెల్లడించారు. దీనిని బట్టి పాక్ కుతంత్రాలను గమనించవచ్చు. అతడు పాక్ స్పెషల్ సర్వీస్ గ్రూప్ నుంచి లష్కరేలోకి సహాయకారిగా వచ్చినట్లు తెలుస్తోందని దర్యాప్తు బృందానికి చెందిన ఓ అధికారి పత్రికలకు వెల్లడించారు. ఈనేపథ్యంలో ఉగ్రవాదులకు, పాక్ సైన్యానికి మధ్య ఉన్న సంబంధాలను ఇది తెలియజేస్తోందన్నారు. పాక్ పారా కమాండోలు అత్యాధునిక శిక్షణ పొందుతున్నారు. వీరు సంప్రదాయేతర యుద్ధతంత్రం, కోవర్ట్ ఆపరేషన్లలో దిట్టలు. శిక్షణలో వీరిని మానసికంగా.. శారీరకంగా బలోపేతం చేస్తారు. దీంతోపాటు- యుద్ధరంగంలో ఎత్తుగడలు కూడా నేర్పిస్తారు. వీరు అత్యాధునిక ఆయుధాల వినియోగంలోను, నేరుగా చేతులతో పోరాడటంలోను నిపుణులు. ఈ దాడిలో పాల్గొన్న వారిలో కొందరు గతంలో గగన్‌నగర్, గదర్‌బాల్ అడవుల్లో ఆరుగురు స్థానికేతరులు, ఒక డాక్టర్‌ను, ఇద్దరు సైనిక పోర్టర్లను హత్య చేసిన ఘటనల్లో పాల్గొన్నారు. మూసా మాత్రం ఈ మూడు దాడుల్లోను పాల్గొన్నాడు. ఇక జునైద్‌భట్, అర్బాజ్ మిర్ కూడా పాక్‌లో శిక్షణ పొందినట్లు- గుర్తించారు. పహల్గాంకు చేరుకునేందుకు దాదాపు 22 గంటల పాటు టెక్కింగ్ చేసినట్లు దర్యాప్తులో తేలిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. తమ ప్రణాళికను అమలుచేసేందుకు కోకెర్నాగ్ అడవుల నుంచి బైసరన్ లోయ వరకు కాలి నడకన వచ్చినట్లు తెలుస్తోంది. ఈ విషయమే ఉగ్రమూకకు సైనిక శిక్షణ లభించిన అంశాన్ని తెలియ జేస్తోంది. ఇప్పటికే ఈ మూకను భారత సైన్యం వేటాడుతోంది. నాలుగుసార్లు త్రుటిలో వారు భద్రతా దళాల నుంచి తప్పించుకొన్నారు. మరికొన్ని రోజుల్లో దొరకవచ్చని అధికారులు చెబుతున్నారు. ఈక్రమంలో వారిని కనుగొనేందుకు అడవుల్లో గాలిస్తున్నారు. పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి తర్వాత భారత భద్రతా బలగాలు అప్రమత్త మయ్యాయి. ముష్కరులను పట్టుకునేందుకు గాలింపు చర్యలను ముమ్మరం చేశాయి. పహల్గామ్ ఉగ్రదాడిపై జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఎ దర్యాప్తు చేస్తోంది. ఈ ఘటనకు సంబంధించిన పలు వీడియోలు, సమాచారం అందడంతో వాటి ఆధారంగా.. ఉగ్రవాదులను గుర్తించడానికి విచారణను వేగవంతం చేసింది. ఇందులోభాగంగా ఉగ్రదాడి ప్రదేశంలో సీన్ రీక్రియేట్ చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఆ సమయంలో ఉన్న పర్యాటకులు, స్థానిక ప్రజలను ప్రశ్నిస్తున్నారు. అక్కడ వారు తీసుకున్న ఫొటోలు, వీడియోలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. ఈక్రమంలో కశ్మీర్‌లో మరిన్ని ఉగ్ర దాడులు జరిగే అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరించాయి. పహల్గాం దాడి అనంతరం కశ్మీరీ లోయలో స్లీపర్‌సెల్స్ యాక్టివేట్ అయినట్లు తెలిపాయి. పహల్గాం ఉగ్రదాడి తర్వాత జమ్మూకశ్మీర్‌లో ఉన్న ఉగ్రవాదుల ఇళ్లను సైన్యం పేల్చేస్తుండడంతో దానికి ప్రతీకారంగా వారు పెద్దఎత్తున దాడులకు ప్రణాళికలు రచిస్తున్నట్లు- తమకు సమాచారం అందిందని నిఘా వర్గాలు పేర్కొన్నాయి. స్థానిక ప్రజలు, పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలని..ఎవరైనా అనుమానాస్పదం గా కనిపిస్తే భద్రతా బలగాలకు సమాచారం ఇవ్వాలని సూచించాయి. దీంతో ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా కశ్మీర్ వ్యాప్తంగా ఉన్న మొత్తం 87 టూరిస్టు కేంద్రాల్లో 48 కేంద్రాలను మూసివేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. కశ్మీర్‌లోని ప్రధాన ప్రదేశాలు గుల్మార్గ్, సోనామార్గ్ దాల్ లేక్ ప్రాంతాలతో సహా పలు సున్నితమైన పర్యాటక ప్రదేశాల్లో భద్రతా దళాలు, స్థానిక పోలీసులు ప్రత్యేక బృందాలను మోహరించాయి. ఏప్రిల్ 22న పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు భీకర దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. దీంతో అక్కడినుంచి పర్యాటకులను ప్రత్యేక విమానాల్లో తరలించి.. ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టాయి. ప్రస్తుతం మళ్లీ పర్యాటకులు కశ్మీర్‌కు వస్తున్న నేపథ్యంలో నిఘా వర్గాలు తాజా హెచ్చరికలు చేశాయి.



# తెలంగాణకు ఎప్పటికి కాంగ్రెస్ పార్టీనే విలన్

**ఎంత ధాన్యం కొన్నారో లెక్కలు చెప్పండి**

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి విమర్శలు**

సూర్యాపేట,ఏప్రిల్29 :
తెలంగాణకు ఎప్పటికి కాంగ్రెస్ పార్టీనే విలన్ అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేరు విలన్ గానే తెలంగాణ చరిత్రలో నిలిచిపోతుంది.. 16 నెలల్లో సమైక్య రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు వచ్చాయని ఆరోపించారు. ఒక్క ఏడాదిలోనే గురుకుల పాఠశాలల్లో 90 మంది విద్యార్థులు చనిపోయారు అని చెప్పుకొచ్చారు. ఇక, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉత్తర కుమార ప్రగల్భాలు ఆపాలని సూచించారు. ఈ రోజు వరకు ఎంత ధాన్యం కొన్నారో ఉత్తమ్ కుమార్ లెక్క చెప్పాలి అని డిమాండ్ చేశారు. ఎన్ని వడ్లు కొన్నారు?.. ఎంత బోనస్ ఇచ్చారో చెప్పాలన్నారు. చెప్పకపోతే మీరు రండలు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ మీద ఎందుకు ఏడుస్తున్నారు.. కేసీఆర్ మీకు సంవత్సరం పైనే సమయం ఇచ్చారని జగదీష్ రెడ్డి తెలిపారు. ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ బహిరంగ సభపై ప్రజల్లో చర్చ జరుగుతోంది అని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తెలిపారు. ఇక, సభకు వచ్చిన తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు.. బహిరంగ సభలో రేవంత్ రెడ్డి పేరు కేసీఆర్ చెప్పలేదని సీఎం బాధపడుతున్నారనిఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ ని కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు గుర్తు పెట్టుకోవడం లేదని సెటైర్లు.. ఇక, తెలంగాణను ఆంధ్రాలో కలిపింది కాంగ్రెస్ పార్టీ.. తెలంగాణ పేరు ఎత్తితే వాళ్ళను నక్సలైట్ల పేరుతో కాంగ్రెస్ కాల్చి చంపింది అని గుర్తు చేశారు. చంద్రబాబు చేతిలో నడ్డి విరిగిన కాంగ్రెస్ 2004లో టీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకుంది.. యూపీఏ కామన్ మినిమమ్ ప్రోగ్రామ్ లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును టీఆర్ఎస్ పెట్టించింది.. కేసీఆర్ తిడుతున్న వాళ్ళు నాడు సమైక్యాంధ్ర తొత్తుల కింద ఉన్నారు అని జగదీష్ రెడ్డి పేర్కొన్నారు.ఎన్‌డిఎస్ఎ ఇచ్చిన రిపోర్ట్ నిజమని నిరూపించు ఉత్తమ్ కుమార్ రెడ్డి మాజీమంత్రి జగదీష్ రెడ్డి సవాల్ విసిరారు. కాంగ్రెస్ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ తెలంగాణకు వస్తే ఎవరూ పట్టించుకోలేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ఏం మాట్లాడుతారోనని మీరు, ప్రజలు ఎదురు చూశారు.. అసెంబ్లీలో పిల్లల్ని ఏం పీకలేకపోతున్నారు.. అవతలి టీమ్ బలహీనంగా ఉందని పిల్లల్ని అసెంబ్లీకి పంపుతున్నారు.. కేసీఆర్ ఏ టైంకి, ఎట్లా రావాలో అసెంబ్లీకి వస్తారు.. ప్రతి



రైతుకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని జీవో ఇచ్చారు.. 41 వేల కోట్లు రుణమాఫీ అని చెప్పి 21 వేల కోట్లు చేశామని చెప్పారు.. ఇప్పుడు రైతు రుణమాఫీ పూర్తి అయిందని అంటున్నారు.. బీఆర్ఎస్ సభను చూసి లాగులు తడుపుకుంటున్నారని సెటైర్లు వేశారు.

# నామినేషన్ దాఖలు చేసిన పాకా

**పార్టీలో వెనకబడిన వర్గాలకు ప్రాధాన్యం**

విజయవాడ,ఏప్రిల్29 ):
బీజేపీ రాజ్యసభ అభ్యర్థిగా ఎన్డీయే కూటమి తరపున పాకా వెంకట సత్యనారాయణను ఎంపిక చేయడంతో ఆయన మంగళవారం విజయవాడలో నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు పార్టీ కార్యాలయానికి చేరుకున్న ఆయనకు కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, పార్థసారథి, ఇతర నేతలు శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాకా మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా తాను బీజేపీలో పని చేస్తున్నానని, బీజేపీ పట్టణ అధ్యక్షుడి నుంచి రాష్ట్ర నేతగా ఎదిగానని, డ్రాఫ్టింగ్ కమిటీ- ఛైర్మన్‌గా, కేంద్ర మంత్రుల బృందానికి కన్వీనర్‌గా, క్రమశిక్షణ సంఘం కమిటీ- ఛైర్మన్‌గా పని చేశానని అన్నారు. వెనుకబడిన తరగతుల వారికి పార్టీలో ప్రాధాన్యత, పార్టీ కోసం పని చేసే వారికి గుర్తింపు వస్తుందనేందుకు తనకు రాజ్యసభ ఎంపికే నిదర్శనమని పాకా వెంకట సత్యనారాయణ అన్నారు. రాష్ట్ర నేతలు అందరూ తన పేరు సూచించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తన మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టు-కునేలా పని చేస్తానని అన్నారు. ఏపీలో బీజేపీ బలోపేతం చేస్తూ కూటమి లక్ష్యాలను ముందుకు తీసుకెళతానన్నారు. అన్ని వర్గాల వారిని అక్కున చేర్చుకునేలా కలిసి పని చేస్తామని, దేశం హితం, రాష్ట్రం అభివృద్ధి కోసం కలిసి ప్రయాణిస్తామని స్పష్టం చేశారు. మోదీ నేతృత్వంలో జరిగే అభివృద్ధిలో తనకు భాగస్వామ్యం కలగడం ఆనందంగా ఉందన్నారు. మోదీ, అమిత్ షా, నడ్డాలతో కలిసి పనిచేసే అవకాశం రావడం మా పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. వివాదాస్పద చట్టాలు పక్కన పెట్టి మోదీ తీసుకునే నిర్ణయాలు ఆదర్శంగా ఉన్నాయని పాకా వెంకట సత్యనారాయణ పేర్కొన్నారు. పాకా సత్యనారాయణ మొట్టమొదటి నుంచీ బీజేపీ కోసం పని చేశారని, ఆయన సేవలు గుర్తించి రాజ్యసభకు ఎంపిక చేయడం ఆనందంగా ఉందని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ అన్నారు. పార్టీని నమ్ముకుని పని చేసిన వ్యక్తికి సముచిత స్థానం దక్కిందని అన్నారు. తాను, ఆయన భీమవరం రోడ్లపై ఒకే బండి మీద తిరిగామని, 35 సంవత్సరాలుగా మేము కలిసి పని చేస్తున్నామని చెప్పారు. ఇప్పుడు ఢిల్లీలో కూడా మేమిద్దరం రాష్ట్రం కోసం కలిసి పని చేస్తామని అన్నారు. కార్యకర్తలు సేవలను గుర్తించి ఇటీవల పార్టీ నాయకత్వం నిర్ణయాలు తీసుకుంటు-ందని, తాను, పాకా సత్యనారాయణ, సోము వీర్రాజు, సత్యకుమార్‌లు సమకాలీకులమని తెలిపారు. మేమంతా కలిసిపని చేశామని.. ఇప్పుడు కలిసి పదవుల ద్వారా అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యామన్నారు. కష్టపడి పని చేసే కార్యకర్తలకు పార్టీలో తప్పకుండా గుర్తింపు ఉంటు-దని శ్రీనివాస వర్మ అన్నారు

# మిషన్ భగీరథ నీటి సరఫరా పరిష్కారం కోసం కృషి

**-గ్రామ ప్రజలతో సమావేశం**

**-ఎంపీడీవో నరేందర్ రెడ్డి**

యాచారం సూర్య న్యూస్ ( ఏప్రిల్ 29):.
తాడిపర్తి, మేడిపల్లి గ్రామాల్లో మంగళవారం ఎంపీడీవో నరేందర్ రెడ్డి మంచినీటి సరఫరా అధికారులతో కలిసి మంచినీటి సరఫరా తీరును పరిశీలించారు. మేడిపల్లిలో చాలావరకు నీటి వినియోగదారులు నల్లాలకు మోటర్లు బిగిస్తున్నారని మోటర్లు బిగించడంతో ఊరందరికీ సరిపడా నీళ్లు అందే అవకాశం ఉండదన్నారు. ఇందుకోసం నల్లాల వద్ద మోటార్లను బిగించవద్దని సూచించారు. ఎండలు మరింత జఠిలం అవుతున్న నేపథ్యంలో మంచినీటి వాడకానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. తాడిపర్తిలో మిషన్ భగీరథ



నీటి సరఫరా కోసం అద్దెకు తీసుకున్న ఓ ప్రైవేటు బోరును పరిశీలించారు. అనంతరం పలువురు గ్రామస్తుల్ని కలిసి నీటి సమస్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. జనాభా ప్రాతిపదికన నీటి సరఫరా సరిపోవడం లేదని సరఫరా పరిమాణం పెంచడానికి సన్నాహాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మోటార్ల వద్ద పరిమాణానికి తగ్గి పైపులు వేయడంతో నీటి సరఫరా తగ్గుముఖం పడుతుందని ఇందుకు



అనుగుణంగా పైపుల పరిమాణం పెంచేందుకు కృషి చేస్తామన్నారు. మోటార్ల వద్ద, మంచినీటి సంపుల వద్ద సమస్యలు ఎక్కడ తలెత్తుతున్నాయో పరిశీలించామని సమస్యల్ని గుర్తించి నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ రాజు, ఎఈ సుభాష్, ఎఈ కార్తీక్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.



షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 29): షాద్ నగర్ పట్టణంలోప్రముఖ డెంటల్ డాక్టర్ గా సమాజ సేవలో పేరున్న ప్రముఖ సామాజికవేత్త, జర్నలిస్టు మరియు పలు రంగాల్లో విశేష సేవలందించిన డాక్టర్

# సామాజికవేత్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబుకు డాక్టరేట్

కొమ్ము వెంకన్న బాబుకు ఇటీవల గౌరవ డాక్టరేట్ అందించిన సందర్భంగా షాద్ నగర్ మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు రతన్ కాలనీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాలువా, పూలమాల తో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమాన్ని స్థానిక 22వ వార్డ్ మాజీ కౌన్సిలర్ నడి కూడా సరితయాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. యాదగిరి యాదవ్ మాట్లాడుతూ...డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు తన జీవితాన్ని పూర్తిగా ప్రజాసేవకు అంకితం చేసి, సామాజిక న్యాయానికి అండగా నిలిచారు. కన్స్యూమర్ ఫోరం, హ్యూమన్ రైట్స్ కమిషన్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వంటి విభిన్న రంగాలలో తన ప్రత్యేకతను చాటుతూ, పత్రికా రంగంలో కూడా విశిష్ట సేవలందించారు. ఆయన ఆధ్యాత్మికత, సేవా దృక్పథం, మానవీయత కలగలిసిన జీవన విధానం సమాజానికి ఆదర్శప్రాయంగా నిలుస్తోంది అని అన్నారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ ు "డాక్టర్ వెంకన్న బాబు లాంటి మహానుభావుల సత్కారం, వారు చేసిన సేవలకు గుర్తింపుతో పాటు, ఈ తరం యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది" అని ప్రశంసించారు.సన్మాన గ్రహీత డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు మాట్లాడుతూ..నన్ను సత్కరించిన నా శ్రేయోభిలాషులు, నడి కూడ యాదగిరి యాదవ్,పిప్పళ్ళ వెంకటేష్ యాదవ్, రోమియో రమేష్,రవి నాయక్, దాసరి వెంకటేష్ గార్లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు .

# అగ్ని బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం నిత్యవసర సరుకులు పంపిణీ

రేపల్లె ..
రేపల్లె పట్టణ18 వ వార్డుకు చెందిన.. కారుమూరి శ్రీనివాసరావు ఇల్లు అగ్నిప్రమాదమునకు గురైనదని తెలుసుకొని, రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గణేష్ ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి మహిళా విభాగమునకు సంబంధించిన, మహిళా నాయకులు చందోలు నాగలక్ష్మి కుమారి ఆర్.టి.ఐ విభాగం.. రేపల్లె నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు వీసం. నాగలక్ష్మి సజ్జా పద్మావతి 4వ వార్డు కౌన్సిలర్ నాగలక్ష్మి .. 23 వ వార్డు శారదా సుజాత టీచర్ వీరందరి సహకారంతో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం, బియ్యం ,నిత్యవసర సరుకులు, దుప్పట్లు, చీరలు, కూరగాయలు, అందజేయటం చేయడం జరిగింది....

# జిప్‌లైన్ ఆపరేటర్‌పై అనుమానాలు

**-అతని వ్యవహార శైలి సెల్ఫీ వీడియోలో రికార్డు**

**-విచారణకు సమన్లు ఇచ్చిన ఎన్ఐఎ**

శ్రీనగర్,ఏప్రిల్29
పెహల్‌గామ్ ఉగ్రదాడికి సంబంధించి ఓ కొత్త వీడియో వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే, ఆ వీడియో పలు అనుమానాలకు తావిస్తోంది. అహ్మదాబాద్‌కు చెందిన ఓ పర్యాటకుడు జిప్‌లైన్ పై రైడ్ చేస్తూ సెల్ఫీ వీడియో తీసుకున్నాడు. అందులో ఉగ్రదాడికి సంబంధించిన దృశ్యాలు రికార్డయ్యాయి. జిప్‌లైన్‌పై ప్రయాణిస్తూ అతడు కేరింతలు కొడుతుండగా.. కింద ఉన్న పర్యాటకులు కేకలు వేస్తూ పరుగులు తీస్తున్న దృశ్యాలు అందులో నిక్షిప్తమయ్యాయి. అంతేకాదు తుపాకీ శబ్దాలు కూడా వినిపించాయి. ఈ రైడ్‌కు ముందు జిప్‌లైన్ ఆపరేటర్ వ్యవహార శైలిపై పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. 'అల్లాహూ అక్బర్' అంటూ మూడుసార్లు జిప్‌లైన్ ఆపరేటర్ అనడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో అతడిని విచారించేందుకు ఎన్ఐఏ సమన్లు జారిచేసినట్లు తెలుస్తోంది.మరోవైపు పెహల్‌గామ్ ఉగ్రదాడికి పాల్పడిన ముష్కరుల కోసం కశ్మీర్ లోయలో వేట కొనసాగుతోంది. గత వారం రోజులుగా కశ్మీర్ లోయను సైన్యం జల్లెడపడుతోంది. ఈ క్రమంలో ఈ కేసు దర్యాప్తులో కీలక విషయాలు వెల్లడయ్యాయి. ఉగ్రవాదులు చైనా మెసేజింగ్ యాప్‌లను వాడినట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు గుర్తించాయి. ఈ యాప్‌ల సాయంతోనే ఉగ్రవాదులు భారత సరిహద్దుకు ఆవల ఉన్నవారితో సమచారాన్ని పంచుకున్నాయని, ఆదేశాలు అందుకున్నాయని వివరించాయి. ఈ యాప్‌లను 2020లో గల్వాన్ ఘర్షణ అనంతరం భారత్ నిషేధించిందని పేర్కొన్నాయి. గల్వాన్ ఘర్షణ తర్వాత ఇండియా నిషేధం విధించిన చైనా మెసేజింగ్ యాప్స్‌లో వీచాట్, క్యూక్యూ ఇంటర్నేషనల్ వంటివి ఉన్నాయి.

# ప్రధాని మోడీ పర్యటనకు భారీ ఏర్పాట్లు

**మోడీ పర్యటించేప్రాంతాలను పరిశీలంచిన ఎస్పీజి**

అమరావతి,ఏప్రిల్29 ):
ప్రధాని నరేంద్ర మోడీ మరోసారి ఆంధ్రప్రదేశ్ పర్యటనకు రాబోతున్న వేళ ఏర్పాట్లు ముమ్మరం చేశారు. పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నారు. మే 2వ తేదీన ఏపీ రాజధాని అమరావతి పనులకు భారత ప్రధాని శంకుస్థాపన చేయబోతున్నారు .. మోడీ పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఏపీ ప్రభుత్వం.. ఇప్పటికే అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేసింది.. మంత్రులు, అధికారులతో కమిటీలు వేసి.. ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తున్నారు.. ఇక, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ప్రతీరోజూ.. ప్రధాని మోడీ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్షలు నిర్వహిస్తూ ఆరా తీస్తున్నారు.. ఇక, ప్రధాని పర్యటనకు మూడు రోజుల ముందే ఎస్పీజీ రంగంలోకి దిగింది.. అమరావతి చేరుకున్న ప్రధాని మోడీ భద్రతా దళం.. ప్రధాని నరేంద్ర మోడీ పర్యటించే ప్రాంతాలను పరిశీలించి.. మోడీ టూర్ సాగే రూట్లలో ప్రయాణిస్తూ.. ప్రత్యేకంగా పరిశీలించింది.. హెలిప్యాడ్, సభా వేదిక మార్గం, సభా వేదిక వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించింది.. భద్రతా ఏర్పాట్లను ఎస్పజకి స్థానిక అధికారులు వివరించారు. ప్రధాని మోడీ అమరావతి పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఇప్పటికే ఖరారు అయ్యింది.. ప్రధాని మోడీ టూర్‌కు సంబంధించిన షెడ్యూల్ అధికారికంగా ఏపీ ప్రభుత్వానికి అందింది.. రాజధాని నిర్మాణ పనుల పునఃప్రారంభంతో పాటు- పలు ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేయనున్న విషయం విదితమే కాగా.. మే 2వ తేదీన తిరువనంతపురం ఎయిర్‌పోర్ట్ నుంచి ప్రత్యేక విమానంలో మధ్యాహ్నం 12.40 గంటలకు బయల్దేరి.. మధ్యాహ్నం 2.50 గంటలకు మోడీ గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకోనున్నారు .. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో అమరావతికి చేరుకోనున్నారు. ఏపీ సచివాలయం ఎదురుగా ఉన్న హెలిప్యాడ్ నుంచి 3.30 గంటలకు వేదిక వద్దకు చేరుకుంటారు.. ఇక, అప్పటి నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు వివిధ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కాబోతున్నారు.. మొత్తంగా ప్రధాని మోడీ అమరావతి పర్యటన గంట 15 నిమిషాల పాటు-సాగనుంది.. ఆ తర్వాత హెలికాప్టర్‌లో గన్నవరం ఎయిర్‌పోర్ట్ చేరుకుని.. అక్కడి నుంచి సాయంత్రం 5.20 గంటలకు ఢిల్లీకి బయల్దేరి వెళ్లనున్నారు.

# స్కూల్ యూనిఫామ్ క్లాత్ పంపిణీ



షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 29):
కేశంపేట్ మండల పరిధిలోని బైర్ ఖాన్ పల్లి మహిళా సమాఖ్య వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ స్కూల్ యూనిఫామ్ ప్యాంట్ క్లాత్ ను అందించామని మండల అభివృద్ధి అధికారి రాజేంద్రరెడ్డి, మండల ఎంపీడీఓ రవిచంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోమొత్తం 41 ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు1204,విద్యార్థినిలు. 1463మొత్తం విద్యార్థులు 2667 ఉన్నారని వారికి దిగువ దుస్తులు మహిళా సంఘాల కు పంపిణీ చెయ్యడం జరిగింది,4062.32 మీటర్లు త్వరలోనే అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రాజేందర్ రెడ్డి ఎంపీడీఓ రవిచంద్ర కుమార్ రెడ్డి, ఏపిఎం భగవంతు సిసి రామచంద్రయ్య అకౌంటెంట్ కవిత, కల్పన చైతన్యరెడ్డి, బై ఖాన్ పల్లి విఓ అనిత తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆర్టీసీ డ్రైవర్ అక్బర్ కు ప్రగతి చక్ర అవార్డు . వనపర్తి డిపో రీజినల్ మేనేజర్ చేతుల మీదుగా.




షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 29): షాద్ నగర్ పట్టణానికి చెందిన అక్బర్ ప్రభుత్వ ఆర్టిసి ఉద్యోగి బుధవారం 30 తేదీన తెలంగాణ ప్రభుత్వ ఆర్టీసీ ఉద్యోగానికి రిటైర్మెంట్ తీసుకుంటున్న సందర్భంగా వనపర్తి డిపో రీజినల్ మేనేజర్ చేతుల మీదుగా ప్రగతి చక్ర అవార్డు అందుకున్నారు. నేడు బుధవారం షాద్ నగర్ ఆర్టీసీ డిపోలో వీడుకోలు సమావేశం నిర్వహిస్తున్నట్లు అక్బర్ తెలిపారు. సందర్భంగా స్నేహితులు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ళ కోసం, అర్హులైన ఇల్లు లేని పేద వారిని గుర్తించండి

## -స్పెషల్ సెక్రెటరి హౌసింగ్ డిపార్ట్మెంట్ శ్రీ వి.పి గౌతమ్ ఐఏఎస్.

రంగారెడ్డి జిల్లా కలెక్టర్,సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 29 తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకం లో భాగంగా తుక్కుగూడ మునిసిపాలిటిలో తేది.29.04.2025 మంగళవారం రోజున 8వ వార్డ్ మంఖాల్, 10 వ వార్డు తుక్కుగూడలో మరియు మహేశ్వరం మండలంలోని సిరిగిరి పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల యొక్క ఎంపిక జరుగుతున్న తీరు మరియు ఇంత వరకు సేకరించిన లబ్ధిదారుల వివరాలు ఇంటిఇంటికి తిరిగి తనిఖీ చేసారు. అదేవిధంగా ఈ సందర్బంగా స్పెషల్ సెక్రెటరి లబ్దిదారులతో మాట్లాడం జరిగినది. ఇట్టి పరిశీలనలో లబ్ధిదారుల యొక్క కుటుంబ ప్రస్తుత నివాస స్థితిగతులు, వారి ఆర్థిక పరిస్థితులు మరియు లబ్దిదారుల ఎంపిక వివరాల గురించి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్బంగా స్పెషల్ సెక్రెటరి లబ్ధిదారులతో మాట్లాడుతూ



నిజమైన లబ్దిదారులని ఇంటి దగ్గరే అధికారులు వచ్చి వాళ్ళ వివరాలను సేకరించి ఎంపికచేయడం జరుగుతుందని వ్యక్తం తెలిపారు. అదేవిధంగా అర్హులైన ఇల్లు లేని పేద వారిని గుర్తించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలోరంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీమతి ప్రతిమ సింగ్ ఐఏఎస్,(ఎల్ బిఎస్) గారు పాల్గొని మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారుని ఇంటికి వెళ్లి ఖచ్చితమైనసర్వే చేసి ప్రభుత్వానికి మరియు జిల్లాకి మంచి పేరు తీసుక రావాలని అధికారులను ఆదేశించారు. ఇట్టి కార్యక్రమలో గౌరవ శ్రీ



వి.పి.గౌతమ్ ఐఏఎస్, స్పెషల్ సెక్రెటరిహౌసింగ్ డిపార్ట్మెంట్, అడిషనల్ కలెక్టర్ శ్రీమతి ప్రతిమ సింగ్ ఐఏఎస్, ఎల్ బి ఎస్ ,ధరావత్ చంప్లా నాయక్ ప్రాజెక్టు డైరెక్టర్ హౌసింగ్-రంగా రెడ్డిజిల్లా, శ్రీమతి ఎ.వాణి కమిషనర్ తుక్కుగూడ మునిసిపాలిటి, టి.సైదులు,తాసిల్దారు మహేశ్వరం మండలం, శ్రీమతి కె. శైలజ రెడ్డి, ఎంపీడీఓ మహేశ్వరం మండలం, రామ్ ప్రసాద్ వెరిఫికేషన్ ఆఫీసర్ మరియు మునిసిపల్, మండల సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- : షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 29): షాద్ నగర్ మార్కెట్ యార్డ్ లో కొందుర్గ్ ప్రాథమిక సహకార సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని,రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ప్రభుత్వం ఏ గ్రేడ్‌కు రూ. 2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,కొందుర్గ్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణా రెడ్డి, ఫరూఖ్ నగర్ ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ బక్కన్న యాదవ్,కొందుర్గ్ ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ దామోదర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మల్లేష్, కరుణాకర్ భాస్కర్ గౌడ్ నవీన్, భరత్,రవినాయక్,మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,అగ్గనూర్ బస్వ%శీ%, ఇబ్రహీం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజు గౌడ్,సుదర్శన్ గౌడ్, హరినాథ్ రెడ్డి,నర్సింహులు, కుమారస్వామి గౌడ్,చంద్రశేఖర్, పురుషోత్తం రెడ్డి,శ్రీనివాస్, కుమారస్వామి గౌడ్,కొమ్ము కృష్ణ, మహబూబ్ షరీఫ్,రఘునందన్ సుదర్శన్,అనిల్,గంగనమోని సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు






# విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం


మైత్రి యువజన సంఘం ఆధ్వర్యంలో

షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 29): కేశంపేట్ మండల పరిధిలోని వేములనర్వ గ్రామంలో మదర్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్ లో జిమ్స్ హాస్పిటల్ వారిచే మైత్రి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైనది.ఈ కార్యక్రమంలో జిమ్స్ హాస్పిటల్ వైద్యులు రఘునందన్ గారి వైద్య బృందం గ్రామంలోని 128మందికి పరీక్షలు నిర్వహించి మందులను ఇవ్వడం జరిగింది 12 మందికి చిన్న జీయర్ స్వామి హాస్పిటల్ కు చికిత్స నిమిత్తం తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో జిమ్స్ హాస్పిటల్ డాక్టర్స్ రఘురాం జనరల్ ఫీజిస్తాన్, డాక్టర్ మృదుల, డాక్టర్ సల్మాన్,నాయుడు,సురేష్ గౌడ్ మరియు 20 మంది జిమ్స్ హస్పత్రి వైద్య బృందం మరియు పంచాయతీ సెక్రెటరీ ప్రసన్న లక్ష్మి పాల్గొన్నారు.మైత్రి యువజన సంఘం అధ్యక్షులు వన్నాడ మనోహర్ గౌడ్,మల్లేష్,ఆనంద్,నవి,రాఘవేందర్,శ్రీకాంత్ కృష్ణ ర,ఆంజనేయులు,పాల్గొన్నారు.

# పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు

## - మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో అన్నదానం

షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 29) షాద్ నగర్ మున్సిపాలిటీ లోని12వ వార్డు పెద్ద జానంపేట వివేకానందకాలనీలోని పోచమ్మ దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు .సాయి మిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలోవిశ్వావసు నామ సంవత్సరం చైత్ర మాసం పురస్కరించుకొని దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు . అదేవిధంగా అమ్మవారికి ముక్కుపుడక, బొట్టు, కండ్లు సమర్పించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వం, మాజీ కౌన్సిలర్ వెంకట్రామిరెడ్డి, నాయకులు ప్రదీప్, రాఘమరెడ్డి, ముత్యాలు, యూత్ సభ్యులు, భక్తులు ఆర్ కైలాస్ నాథ్, ఆర్ ప్రసాద్, ఎస్ కుమార్, శ్రీశైలం విజయ్, భూషం నరేష్, తేజ, కాలనీ నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు మలగారి సుదర్శన్, పి సంతోష్,



ఎం రవి, సురేష్, పి సాయి, కృష్ణ, నరేందర్, నరేష్, యూత్ సభ్యులు జీవన్, చింటూ, సాయి, శ్రీకాంత్ హరీష్, మహిళలు పాల్గొన్నారు

---

# జి ఎం ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత అంబలి పంపిణీ కార్యక్రమం

(నారాయణ ఖేడ్ ె

నారాయణఖేడ్ మండలంలోని లింగ నాయక్ పల్లి గ్రామంలో జి ఎం ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబలి పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంఫౌండేషన్ చైర్మన్ గుజ్జపు మచ్చేందర్ సూచన మేనకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు పరశురాం రెడ్డి, శ్రీనివాస్, బి. తుకారాం లింగ నాయక్ పల్లి పెద్దలు కృష్ణ, లింగయ్య, నారాయణ, నర్సయ్య, రామయ్య, ఆశయ, సాయిలు, ఆగమయ్య, రాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# బీరప్ప స్వామి కళ్యాణానికి భారీ బందోబస్తు

## -సిఐ నరసింహారావు. దేవాలయ కమిటీ అధ్యక్షులు ఎమ్మె సత్యనారాయణతో కలిసి ఏర్పాట్ల పరిశీలన.



కొత్తూరు, సూర్య టుడే (ఏప్రిల్ 29)

బీరప్ప స్వామి కళ్యాణానికి భారీ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు తెలిపారు. శేరిగూడ భద్ర పల్లి గ్రామంలో జరిగే బీరప్ప పండుగ ఏర్పాట్లను దేవాలయ కమిటీ అధ్యక్షులు ఎమ్మె సత్యనారాయణతో కలిసి సిఐ నరసింహారావు సందర్శించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. వాహనాల రద్దీ దృష్ట్యా తగిన పార్కింగ్ స్థలము, రోడ్ స్టాపర్లు ఎక్కడ ఏర్పాటు చేయాలో అందుకు తీసుకోవలసిన ఏర్పాట్లపై తగిన సూచనలు చేశారు. పార్కింగ్ అనుకూలంగా ఉండే విధంగా దేవాలయం పక్కన ఖాళీ స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా నరసింహారావు... మాట్లాడుతూ... బీరప్ప పండుగ సందర్భంగా వాహనాలు రద్దీ అధికంగా ఉంటుందని, ప్రజలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు కలగకుండా తగిన బందో బస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మురళి గౌడ్, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్, బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు కాడాల శ్రీశైలం, కురుమ సంఘం నాయకులు, తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఆదర్శ గృహాల లబ్ధిదారుల గుర్తింపు

చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 29

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ల ఇటీవల అర్హులైన నిరుపేద లబ్ధిదారులకు గృహ నిర్మాణ పథకం ద్వారా పక్కా గృహా నిర్మాణం కోసం ఐదు లక్షల వరకు కేటాయిస్తామని చెప్పడం జరిగింది. దీంతో మండలంలోని వివిధ గ్రామాల నుండి గృహ నిర్మాణం కోసం అర్హులైన నిరుపేదలు గృహ నిర్మాణ పథకం కోసం ఆయా గ్రామ పంచాయతీలలో అప్లై చేసుకోవడం జరిగింది.ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మొదటి విడత నియోజకవర్గానికి 3,500 పక్కాగ గృహాలను ప్రభుత్వం మంజూరు చేసింది. దీంతో చింతపల్లి మండలంలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు మండలంలో ప్రభుత్వం ప్రత్యేక



అధికారులను కేటాయించింది. అందులో భాగంగా గొల్లపల్లి గ్రామంలో మంగళవారం ఇందిరమ్మ పక్క గృహ కోసం అర్జీ పెట్టుకున్న ఆ నిరుపేద కుటుంబాన్ని గుర్తించేందుకు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కు చెందిన అధికారిని జయశ్రీ, పంచాయతీ కార్యదర్శి హరికృష్ణతో కలిసి గొల్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల సమైక్య నగర్ కాలనీలో అర్జీ పెట్టుకున్న అర్హులైన లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అధికారులు వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారుల నుండి అధికారులు పూర్తి వివరాలను సేకరించారు.?

# నీటి సమస్య ఉండకూడదు

## - మాజీ జడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ

## -బీరప్ప స్వామి పండుగ సందర్భంగా ఉచిత మంచినీటి సరఫరా

కోత్తూరు, సూర్య టుడే (ఏప్రిల్ 29)

నీటి సమస్య ఉండకూడదు మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ, ఆమె మాట్లాడుతూ...శేరిగూడ భద్రయ్యపల్లి గ్రామంలో బీరప్ప స్వామి పండగ సందర్భంగా నీటి అనేక అవసరాలు ముడిపడి ఉన్నందున ఎలాంటి నీటి సమస్య తలెత్తకూడదు అని గ్రామములో నీటి కొరత రాకుండా




ఉండేందుకు నిరంతరం నీటి సరఫరాకు నాలుగు ట్యాంకర్లను ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు కడల శ్రీశైలం, కురుమ సంఘ అధ్యక్షులు ఎమ్మె అజయ్, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కుమ్మరిగూడెం పాండు, నాయకులు ఎమ్మె నరసింహ, అంబటి నరసింహ, జే కృష్ణయ్య, బుడుగు ఆంజనేయులు, ఏమ్మే రాఘవేందర్. మహేందర్ రెడ్డి, కుమార్, ఏమ్మే పాండు, అంబటి రమేష్, ఏమ్మే కుమార్, శ్రీశైలం, బొల్లా కుమార్, ఏమ్మే మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశభక్తి నైతిక, విలువలు నేర్పించడానికి సమ్మర్ క్యాంపు

(సంగారెడ్డి
దేశభక్తి నైతిక మరియు విలువలు నేర్పించడానికి సమ్మర్ క్యాంపు ఉపయోగపడింది. అని డి అంజయ్య న్యాయవాది మరియు విశ్రాంత మండల విద్యాధికారి సంగారెడ్డి పట్టణంలోని బ్రహ్మకుమారి సంస్థ వారు ఐదు రోజుల సమ్మర్ క్యాంప్ ముగిసింది. ఈ నెల 25 నుండి 29 వరకు సమ్మర్ సమ్మర్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. దేశభక్తి ఆధ్యాత్మిక విలువలు నేర్పించడానికి ఐదు రోజుల సమ్మర్ క్యాంపు ఉపయోగపడిందని బ్రహ్మకుమారి సంస్థ సభ్యురాలు బికె అన్నపూర్ణ తెలిపారు. విద్యార్థులకు మెడిటేషన్, డాన్స్, కంటి పరీక్షలు, ఫైర్ ఫైటింగ్ పలు అంశాలలో శిక్షణ ఇవ్వడం జరిగింది. మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు వేసవి శిబిరంలో నేర్చుకున్న అంశాలను నిత్యజీవితంలో ఉపయోగించుకోవాలని కొత్లపూర్ జ్యోతిబాపూలే ప్రిన్సిపాల్ స్రవంతి తెలిపారు. ప్రస్తుతం సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యా




విధానం ఉండాలని సంగారెడ్డి జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి తెలిపారు. బాల్యం నుండి ఇతరులకు సహాయం చేయడం సమాజాన్ని అర్థం చేసుకోవడం వారికి ఉపయోగపడే విధంగా శిక్షణను బాల్య దశ నుండే అలవర్చుకోవాలని న్యాయవాది మరియు విశ్రాంత మండల విద్యాధికారి డి అంజయ్య తెలిపారు. హైదరాబాద్ ఐఐటి నిర్వహిస్తున్న పలు సమాజ అభివృద్ధి కార్యక్రమాల గురించి ఐఐటి శిక్షకుడు అవినాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బికె రాధిక, బి కె జగదీశ్వర్, బి కె రాజేశ్వరి, బి కె రాజవర్ధన్, బి కె సంతోష్ పాల్గొన్నారు

# భూ భారతి చట్టం -2025 అవగాహనా కార్యక్రమంలో పాల్గొన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్, ఎమ్మెల్యే మదన్ మోహన్

(ఎల్లారెడ్డి
లింగంపేట మండలం శెట్పల్లి గ్రామం నందు నిర్వహించిన భూభారతి చట్టం అవగాహనా సదస్సు (పైలట్ ప్రాజెక్ట్) కార్యక్రమంలోఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్,ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ మాట్లాడుతు: లింగంపేట మండల ప్రాంతం భూభారతి చట్టం పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసినందుకు రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి కి మరియు మంత్రి శ్రీనివాస్ రెడ్డి కి ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే మదన్ మోహన్,ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ ధన్యవాదాలు తెలిపారు. ధరణి పోర్టల్ వల్ల ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు ముఖ్యంగా నియోజకవర్గ రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు అని తెలిపారు. భూభారతి చట్టం తేవడంతో రైతుల భూమి సమస్యలు తొలిగిపోతాయి అని ధీమా వ్యక్తం చేసారు. లింగంపేట మండలం భూభారతి చట్టం పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపిక అయిన విషయం తమకు తెల్వగానే చాల సంతోషం అనిపించింది అని ఎమ్మెల్యే,ఎంపీ అన్నారు. ఎల్లారెడ్డి చరిత్రలో రెవెన్యూ మంత్రి రావడం ఇదే మొదటిసారి అని తెలిపారు. అతి తక్కువ సమయంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

**రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతు:** రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా, రైతుల భూ సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు భూభారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు ఆయన వెల్లడించారు. మంత్రి మాట్లాడుతూ, కలెక్టర్లు మరియు రైతులతో సమగ్ర చర్చలు జరిపిన తర్వాత ఈ చట్టాన్ని రూపొందించినట్లు తెలిపారు. ప్రజల నుండి స్వీకరించిన సలహాలను కూడా ఈ చట్టంలో పరిగణనలోకి తీసుకున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ చట్టం అమలుకు ముందుగా, నాలుగు ప్రాంతాల్లో నాలుగు మండలాలను పైలట్ ప్రాజెక్టులుగా ఎంచుకున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మరియు స్థానిక %మీరా% మదన్ మోహన,%వీజూ% సురేష్ కుమార్ షేట్కార్ గారి చొరవతోనే లింగంపేట మండలం పైలట్ ప్రాజెక్ట్ ఎంపిక చేసినట్టు తెలిపారు. ఈ పైలట్ ప్రాజెక్టుల ద్వారా భూ సమస్యలను పరిశీలించి, రైతుల




సమస్యలను పూర్తిగా పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన భరోసా ఇచ్చారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు రాష్ట్ర వ్యవసాయ రంగంలో సానుకూల మార్పులను తీసుకొచ్చే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రంలో జిల్లా కలెక్టర్, ఎల్లారెడ్డి ఆర్డీఓ, జాయింట్ కలెక్టర్, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, శెట్పల్లి %ఢ% చుట్టూ పక్కన ఉన్న గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.

# ఐనాపుర్ గ్రామంలో పోలీస్ బృందం ఆధ్వర్యంలో ప్రజలకు కనువిప్పు కార్యక్రమం

కొమురవెల్లి,ఏప్రిల్30
సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం ఐనాపూర్ గ్రామంలో పోలీస్ బృందం గ్రామ ప్రజలకు కనువిప్పు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్,జిల్లా పోలీస్ కమిషనర్ డా.అనురాధ మేడం ఆదేశాల మేరకు జరుగగా,సమాచార పౌరసంబంధాల శాఖ తెలంగాణ సాంస్కృతిక సారధి సంయుక్త కళాబృందం వేదికపై పాటలు,మాటలు ఈ కార్యక్రమంలో ప్రజలను చైతన్య పరిచాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కొమురవెల్లి మండలం ఎస్ఐ లింగంపల్లి రాజు గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్ఐ రాజు మాట్లాడుతూ...మంత్రాలు తంత్రాలు అంటూ మూఢనమ్మకాలు నమ్మవద్దని,మూఢనమ్మకాలు నమ్మి ఒకరిపై ఒకరు దాడులు చేసుకొని శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దని ప్రజలకు సూచించారు.ఏదైనా సమస్య ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ కు రావాలని,ఇరు వర్గాలను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు.గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు గురించి గ్రామ ప్రజలు,వ్యాపారస్తులు,ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు.సీసీ కెమెరాలు 24 గంటలపాటు ప్రజలకు సెక్యూరిటీని ఇస్తాయని తెలిపారు.అలాగే ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్య చేసుకుని జీవితాలు నాశనం చేసుకోవద్దని,ఉన్న కుటుంబ సభ్యులను దుఃఖసాగరంలో ముంచవద్దని,రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఐనాపూర్ తాజా మాజీ సర్పంచ్ చెరుకు రమణా



రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కాయిత రాజేందర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి మెరుగు కృష్ణ గౌడ్,సిద్దిపేట పోలీస్ కళాబృందం,సాంస్కృతిక సారధి కళాకారులు,బాలు,రాజు,తిరుమల,విన్నింటి రత్నం,పిల్లిట్ల శ్యామ్ సుందర్,ననువాల కనకయ్య,గెంటె హరిప్రసాద్,తంద బిక్షపతి,పిల్లిట్ల ప్రకాష్,శైలజ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మాణిక్ రావు

(జహీరాబాద్(
రాష్ట్రీయ బసవ దళ్ వారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శంకర్ పటేల్ ఆహ్వానం మేరకు పట్టణం లోని బసవ మంటప్ లో జరిగిన ఉచిత హెల్త్ క్యాంపు ,రక్త దాన శిబిరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరికి ముందుగా బసవ జయంతి శుభాకాంక్షలు తెలిపారు, రక్త దానం చేయడం ఒక పుణ్య కార్యం అని ,బసవ జయంతి పురస్కరించుకొని రాష్ట్రీయ బసవ దళ్ వారు ప్రతి సంవత్సరం రక్త దాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు, అనంతరం రక్త దానం చేసిన వారికి సర్టిఫికెట్ ఇచ్చి అభినందించారు.....

ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ,ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అశోక్ శేరి , సీనియర్ నాయకులు నామ రవికిరణ్,మాజీ పట్టణ అధ్యక్షులు మొహియుద్దీన్,ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు బండి మోహన్,మహిళ నాయకురాలు పద్మజ,తులసి దాస్ ,సందీప్ రాజ్ , నగేష్ ,రాష్ట్రీయ బసవ దళ్ తెలంగాణ అధ్యక్షులు శంకర్ పటేల్ ,రాష్ట్రీయ బసవ దళ్ డాక్టర్ శర్మప్ప ,వైద్యులు డాక్టర్ రాజ్ కుమార్,డాక్టర్ సచిన్ ,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.....






# భూభారతితో భూ సమస్యలు పరిష్కారం

## -జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

(జోగిపేట ¬
జోగిపేట పట్టణం లోమంగళవారం ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అదునపు కలెక్టర్ మాధురి ఆందోల్ ఆర్డిఓ పాండు ప్రభుత్వ అధికారులతో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శాంతి వాళ్లు మాట్లాడుతూ ఈ చట్టంలో అధికారుల వికేంద్రీకరణ పౌతి కోసం నోటీస్ విధానం సత్వర న్యాయ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు ఈ చట్టంతో భూ సరిహద్దుల మధ్య గొడవలు ఉండవు అని భూమికి దాహర్ అంశలు రేఖాంశాలతో పక్కగా హద్దులు భూపట్టం ఏర్పాటు చేసుకోవచ్చా అన్నారు రైతులకు భూమతను నమ్మకోవడం జరుగుతుందని తెలిపారు అలాంటి భూములకు హక్కులు లేక గతంలో చాలా ఇబ్బందులు పడ్డారని అన్నారు ధరణిలో జరిగిన పొరపాటును పరిష్కరించే ఆ రక్షణ కలుగుతుందని రైతుల నుండి సూచనలు సలహాలు భూభారతి చట్టంలో పొందుపరచడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు భూముల హక్కుల సులువుగా రైతులకు తీసుకోవడానికి వెనకాల పాటు కల్పించేందుకు ఈ ప్రభుత్వం ఆలోచన చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫుడ్స్ డైరెక్టర్ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి ఆందోల్ మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి ఆందోల్ తాసిల్దార్ డిప్యూటీ తాసిల్దార్ మధుకర్ రెడ్డి ఎంపీడీవో మరియు ఆర్ ఐ లుఆయా గ్రామాల నుండి వచ్చిన పంచాయతీ సెక్రటరీలు ఆయా గ్రామం నుండి వచ్చిన రైతులు అధికారులు పాల్గొన్నారు

# ముందస్తు అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు,

## - బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి భాష

(సంగారెడ్డి ¬
తెలంగాణ రాష్ట్రంలో సిగ్గులేని రాజకీయాలు చేస్తున్నారు ఇది ప్రజాస్వామ్యం అని మర్చిపోయినట్టు ఉన్నారు అని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి భాష విమర్శించారు.అధికారపార్టీ నాయకులు,అధికారులు ,,,,ప్రజాక్షేత్రం లో ,విద్యార్థుల పట్ల మా నాయకులు ఆర్ కృష్ణయ్య, మరియు రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ పిలుపు మేరకుమంగళవారం వరకు, అకాడమీ పూర్తి అయినా కూడా 14లక్షల,75 వేల మంది విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్,,, 8000 కోట్లు రిలీజ్ చేయాలని, కలెక్టరేట్ ,ఆర్డీఓ ఆఫీస్ ,తహసీల్దార్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమం ,నిర్ణయించటం జరిగింది ,, ఈ మేరకు ముందస్తు అరెస్టూ చెయ్యటం ఇది సరికాదు, స్వార్ధపు రాజకీయాల కోసం ,విద్యార్థుల ,మరియు విద్యార్థుల తల్లితండ్రులతో చలగటం ఆడుతున్న ,ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని మా విద్యార్థుల సమస్యలు పట్టించుకోకపోతే తొందరలోనే గద్దదింపే సత్తా మా విద్యార్థి నాయకులకు,విద్యార్థులకు ఉంది మా విద్యార్థులతోనే సాధ్యమని చెప్పేసి ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం, అన్నారుఈ అరెస్టులో భాగంగా విద్యార్థి సంఘం నాయకులు ప్రదీప్ గౌడ్ ,మనన్, నాని రోహిత్, ప్రవీణ్ చింటూ, నవాజ్, శ్రీవర్ధన గౌడ్,కాసిని మనీ తదితరులు అరెస్టు కావడం జరిగింది.




# ఉపాధి హామీ పనులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్



(ఝరాసంగం ¬
సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ బి చంద్రశేఖర్ లోకల్ బాడీస్ మంగళవారం రోజు ఝరాసంగం మండలం కేంద్రం లోని ఝరాసంగం గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పనిచేస్తున్న ప్రదేశాన్ని పరిశీలించి కూలీలకు పలు సూచనలు చేశారు. కొలతల ప్రకారం పనులు చేసి ప్రతి ఒక్కరూ 307 రూపాయలు కూలి డబ్బులు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా టీఏ లకు మరియు ఫీల్డ్ అసిస్టెంట్ కు రోజువారీ మెజర్మెంట్ తీసుకొని కూలీలకు ఎంత రేటు వస్తుందో తెలియపరచాలని చెప్పారు. చాలామంది కూలీలతో మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. కూలి రేట్లపై అందరి కూలీలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. మరియు కుప్పానగర్ లో ఇందిరమ్మ ఇండ్లు పరిశీలన ఏ విధంగా జరుగుతుందని పరిశీలించి గ్రామంలో పర్యటించి ఇందిరమ్మ గృహాలు ఏ విధంగా నిర్మించుకోవాలో లబ్దిదారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్పీర్వో తిరుమల రావు, ఎంపీడీవో సుధాకర్, మండల అధ్యక్షులు హనుమంతు రావు, పాటిల్, రాజుకుమార్ స్వామి, పంచాయతీ కార్యదర్శి స్వప్న,రాఘవేంద్ర, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు



# “ పేరు పేరునా ప్రతి ఒక్కరికి ధన్యవాదములు”

## డిసిఎంఎస్ చైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్





కర్నూలు,
కర్నూలు జిల్లా కో ఆపరేటివ్ మార్కెట్ సొసైటి చైర్మన్ గా నియమించినందుకు జిల్లా తెలుగుదేశంపార్టీ నాయకులను కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన వై. నాగేశ్వరరావు యాదవ్. ఈ సంధర్బంగ మీడియా నాడి ప్రతినిధితో మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌ,, శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి నా యొక్క పేరును సూచించిన పోలిట్ బ్యూరో సభ్యులు కె.ఇ.కృష్ణమూర్తి, జాతీయ పార్టీ ఉపాధ్యక్షులు, డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, మల్లెల రాజశేఖర్, మంత్రివర్యులు టీ.జీ.భరత్, ఎన్.ఎం.డి.ఫరూక్, బీ.సి. జనార్ధన్ రెడ్డి, పార్లమెంట్ శాసనసభ్యులు బస్తిపాటి నాగరాజు, బైరెడ్డి శబరి, యం.యల్.సి బీ.టి.నాయుడు, మాజి యం.యల్.సి కె.ఇ.ప్రభాకర్, శాసనసభ్యులు భూమా అఖిల ప్రియ రెడ్డి, బుడ్డా రాజశేఖర రెడ్డి, గిత్త జయసూర్య, గౌరు చరితారెడ్డి, కె.ఇ.శ్యాం బాబు, బొగ్గుల దస్తగిరి, బీ.వి.జయనాగేశ్వర రెడ్డి పార్టీ ఇన్చార్జీలు కె.మీనాక్షినాయుడు, బీ. వీరభద్ర గౌడ్, కెడిసిసిబి చైర్మన్ డి.విష్ణువర్ధన్ రెడ్డి గార్లకు మరియు పార్టీ ముఖ్యనాయకులకు పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేయడం.నారా చంద్రబాబునాయుడు గారు, శ్రీ నారా లోకేష్ గారు నా పై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకండా నా వంతు కృషి చేసి సంస్థ అభివృద్ధికి పాటుపడతానని తెలియజేశారు.
వై.నాగేశ్వరరావు యాదవ్ గారు మాజి కెడిసిసిబి చైర్మన్ ఎం. మల్లికార్జున రెడ్డి గారితో కలిసి కె.ఇ.ప్రభాకర్ గారిని వారి కార్యాలయం నందు కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి కృత జ్ఞతలు తెలియజేసి వారి ఆశీర్వాదములు తీసుకోవడం జరిగింది. అనంతరం జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు పార్టీ నాయకులు పోతురాజు రవికుమార్, ధరూర్ జేమ్స్, సత్రం రామక్రిష్ణుడు, రెడ్డిపోగు బజారి, మందా అఖిల్, మహేష్ గౌడ్, షేక్షావలి, శ్రీనివాసులు మొదలగు వారు వై.నాగేశ్వరరావు యాదవ్ గారికి శాలువ వేసి అభినందించారు




## భారతీయ జనతపార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్జయంతి ఉత్సవాలు

నంద్యాలభారతీయ జనతాపార్టీ
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బిజెపి శాఖ ఆదేశాల మేరకు, నంద్యాల జిల్లా అధ్యక్షుడు శ్రీ అభిరుచి మధు గారి అధ్యక్షతన, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి జయంతి వేడుకల, సందర్భంగా మేధావుల సదస్సు, నంద్యాల జయంత్ ఫంక్షన్ హాల్ లో భారతీయ జనతా పార్టీ నంద్యాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర శాఖ నుండి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నాగోతు రమేష్ నాయుడు గారు మరియు పోతుకుంట రమేష్ నాయుడు గారు, మాట్లాడుతూ, గత కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ గారిని ప్రత్యక్ష ఎన్నికలలో ఓడిపోయేలా కమ్యూనిస్టులతో చేతులు కలిపి ఓడించిందని తెలిపారు. అలాగే బిఆర్ అంబేద్కర్ గారిని తీవ్రంగా అవమానించింది, ఢిల్లీలో ఆయన స్మారకార్థం ఆరడుగుల స్థలం కేచాయించకపోవడం కాంగ్రెస్ కుటిల మనస్తత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. అలాగే భారతీయ జనతా పార్టీ అంబేద్కర్ గారి నిలువెత్తు విగ్రహాన్ని పార్లమెంట్ ఆవరణలో ఆవిష్కరించిందని , భారతరత్నకు రావడానికి కృషిచేసిందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి జయంతి వేడుకల కన్వీనర్, లింగన్న, కోకన్వీనర్ లు, మేడం మురళిధర్, ఇంటి ఆదినారాయణ , , జాతీయ కౌన్సిల్ సభ్యులు, కసెట్టి కృష్ణమూర్తి, జాతీయ మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యురాలు, శ్రీమతి మోమిన్ షబానా, అడ్వకేట్ నంద%శీ% బాబురావు, బి . వి సుబ్బారెడ్డి, సందు వెంకటరమణ, శివ కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సాగు నీటి పన్ను వసూలుకు చర్యలు చేపట్టండి

### -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

నంద్యాల
ఏళ్ల తరబడి పేరుకుపోయిన సాగునీటి పన్ను బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో సాగు నీటి పన్ను వసూళ్లు, ఆయకట్టు స్థిరీకరణపై ఇరిగేషన్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ సాగునీటి కాలువల ద్వారా సాగు చేసిన భూములకు నీటిపారుదల రుసుం వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కెసి కెనాల్ ద్వారా 1,62,854.46 ఎకరాలకు, ఎస్ఆర్బిసి ద్వారా 1,53,034.8 ఎకరాలకు, తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా 1,28,246.73 ఎకరాలకు, మైలవరం రిజర్వాయర్ ద్వారా 740.21 ఎకరాలకు, శివ భాష్యం సాగర్ ప్రాజెక్టు ద్వారా 12,092 ఎకరాలకు, 104 మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల ద్వారా 40,056.79 ఎకరాలకు నీరు అందివ్వడం జరుగుతుందన్నారు. అందుకు గాను మాన్యువల్ ప్రకారం దాదాపు 20 కోట్ల డిమాండ్ మేర సాగునీటి పన్ను వసూళ్లు చేయాల్సి ఉందన్నారు. జిల్లాలో ఉన్న 360 గ్రామాల నుండి నీటి పన్ను వసూలు చేయడం జరుగుతోందని మిగిలిన 104 గ్రామాలకు నీటి పన్ను వర్తించరాదన్న అంశంపై ఇరిగేషన్, రెవెన్యూ సిబ్బంది పునఃపరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే నీటి పన్ను కోసం 338 గ్రామాల వివరాలు ఆన్లైన్ లో నమోదు చేయడం జరిగిందని పెండింగ్ ఉన్న 24 గ్రామాల వివరాలను కూడా బుధవారం సాయంత్రం లోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు పాత బకాయిలు, 1431 ఫసిలి వరకు నీటి పన్ను మొత్తం దాదాపు 20 కోట్ల రూపాయలుగా లెక్కించడం జరిగిందని, లెక్కించిన మొత్తాన్ని త్వరితగతిన వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.సిద్దాపురం లిఫ్ట్ ఇరిగేషన్ కు సంబంధించి 21,300 ఎకరాలకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు అందివ్వడం జరుగుతుందన్నారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ను ఆయకట్టు స్థిరీకరణ చేసేలా రెవెన్యూ, ఇరిగేషన్ సిబ్బంది చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో కర్నూలు, నంద్యాల జిల్లాల నీటిపారుదల శాఖ సూపరింటెండ్ ఇంజనీర్లు రెడ్డి శేఖర్ రెడ్డి, శివ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఉద్దేశపూర్వకంగానే పికెట్ తొలగింపు

### భారీ బందోబస్తు మధ్య లక్ష్మినారాయణ అంత్యక్రియలు

### మాజీ మంత్రి మారెప్ప,



కర్నూలు,
లక్ష్మినారాయణ హత్యోదంతంపై సీబీఐతో విచారణ జరిపించాలని మాజీ మంత్రి మూలింటి మారెప్ప డిమాండ్ చేశారు. సోమవారం ఆయన చిప్పగిరిలో లక్ష్మినారాయణ భౌతికాయానికి నివాళు లర్పించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన పది నెలల్లో కుల రాజకీయాలకు వత్తాసు పలుకుతూ హత్యా రాజకీయాలకు ఆజ్యం పోస్తున్నారని ఆరోపించారు. పోలీసులు ఉద్దేశపూర్వకంగానే లక్ష్మినారాయణ ఇంటి వద్ద పికెట్‌ను తీసివేశారన్నారు. పికెట్ కొనసాగించాలని హోంమంత్రి అనితకు స్వయంగా తాను విన్నవించినా పట్టించుకోలేదన్నారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ బాబు తదితరులు ఉన్నారు.

## ఏజీబీఎస్సీ చేసిన యువకుడినీ పక్కనపెట్టారు

### -సర్టిఫికెట్లు ఏం చేసుకోవాలి ?

కల్లూరు,
అ గ్రికల్చర్ డిప్లొమా పూర్తయింది. 2024 జనవరి 5 నుంచి 16వ తేదీ వరకు డ్రోన్ రిమోట్ పైలెట్గా శిక్షణ తీసుకున్నా.ఇలాగైనా ఉపాధి లభిస్తుందని ఆశపడ్డా. ప్రభుత్వం మారడంతో మమ్మల్ని పక్కనపెట్టేశారు. శిక్షణ పొందిన సర్టిఫికెట్లు ఏం చేసుకోవాలి. నిరుద్యోగుల విషయంలోనూ రాజకీయం చేయడం ఎంతవరకు సమంజసం. కల్లూరు మండలం పుసులూరు గ్రామానికి చెందిన యువకుడు అగ్రికల్చర్ బీఎస్సీ పూర్తి చేశాడు. వ్యవసాయం పట్ల అతనికున్న ఆసక్తిని గమనించి గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో డ్రోన్ పైలెట్‌గా ఎంపిక చేశారు. రైతులకు సేవ చేసేందుకు అవకాశం కలిసి వచ్చిందని అతను ఎంతో సంతోషించాడు. ఆచార్యా ఎన్‌జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 12 రోజులు రిమోట్ పైలెట్ శిక్షణ కూడా తీసుకున్నాడు. కూటమి ప్రభుత్వం ఆధికారంలోకి రావడంతో టీడీపీ నేతలు ‘తమ్ముళ్ల’ కోసం ఇతడిని పక్కన పెట్టేయడం గమనార్హం

## ధాన్యం కొనుగోలులో సమస్యను పరిష్కరించండి.

### -కలెక్టర్,సివిల్ సప్లై ఎండీని కోరిన ఎమ్మెల్యే సత్యానందరావు.

ఆలమూరు, : ధాన్యం కొనుగోలులో ఏర్పడిన సమస్యను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, సివిల్ సప్లై ఎండీ మనజీర్ జిలానీ సమూన్ ను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఫోన్ ద్వారా సంభాషించి కోరడం జరిగింది. ఆలమూరు మండలం గుమ్మిలేరు నుండి మోదుకూరు వెళు తుండగా రైతుల సమస్యను తెలుసుకున్న ఎమ్మెల్యే వారి వద్ద ఆగి విషయాన్ని తెలుసుకున్నారు. సమస్యను పై అధికారులతో మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే తెలియజేశారు. తమ గోడును విని సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే సత్యానందరావు తెలియజేయడంపై రైతులు సంతోషం వ్యక్తం చేశారు.



## కర్నూలు జిల్లాలో విషజ్వరాలు

కర్నూలు హాస్పిటల్,
కర్నూలు జిల్లాలో విషజ్వరాలు ప్రజలను వణికిస్తున్నాయి. అనేక మంది విషజ్వరాల బారిన పడి ఆసుపత్రుల్లో చేరుతున్నారు. ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రుల్లో ఎక్కువ మంది విషజ్వరాల బారిన పడి చేరుతుండటంతో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రత్యేక దృష్టిని పెట్టారు.కర్నూలు ఆస్పరి మండలం కల్లపరిలో విషజ్వరాలు ప్రబలడంతో అధికారులు అప్రమత్తమయ్యారు.
ప్రత్యేక పరీక్షలు నిర్వహించి...
కల్లపరిలో మూడు వందల యాభై మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించి పరీక్షలు నిర్వహించడంతో అందులో యాభై మూడు మందికి విషజ్వరాలు సోకినట్లు వైద్య బృందాలు నిర్ధారించాయి. నేడు గ్రామానికి రాష్ట్రస్థాయి వైద్యాధికారులు చేరుకుని పరిస్థితిని అంచనా వేసి తగిన చర్యలు తీసుకోనున్నారు.

## ఉగ్రవాదుల దాడికి నిరసనగా కర్నూల్ స్కేటర్స్ ర్యాలీ




కర్నూల్ స్పోర్ట్స్,
కశ్మీర్ లోని పహల్గామ్ పర్యాటకులపై ఉగ్రవాదుల దాడికి నిరసనగా మంగళవారం కర్నూలు జిల్లా రోలర్ స్కేటింగ్ సంఘం ఆధ్వర్యంలో స్కేటింగ్ క్రీడాకారులు ర్యాలీ నిర్వహించారు.ఉగ్రవాదుల దాడికి నిరసనగా స్థానిక ఔట్ డోర్ స్టేడియం స్కేటింగ్ రింక్ నుంచి ఎస్ పి జి చర్చ్, కోట్ల సిర్కర్, కిడ్స్ వరల్డ్ నుండి రాజ్ విహార్ మీదుగా కలెక్టరేట్ వరకు స్కేటింగ్ క్రీడాకారులు ఐదు కిలోమీటర్ల పాటు ర్యాలీ నిర్వహించారు.ఉగ్రవాదుల అణిచివేతకు ప్రభుత్వం చేస్తున్న పోరుకు క్రీడాకారుల సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కేటింగ్ అసోసియేషన్ కార్యదర్శి అబూబకర్, సీఈఓ పి.సునీల్ కుమార్, శిరీష్ బాబు, కోచ్ లు రాజా వర్ధన్, శామ్యల్ రెనాల్డ్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓలకు మండలాలు కేటాయింపు



కర్నూలు జిల్లా పరిషత్,
ఉమ్మడి జిల్లాలో ఎంపీడీఓలు గా పదోన్నతులు పొందిన పరిపాలనాధికారులు, డిప్యూటీ ఎంపీడీఓలకు మండలాలు కేటాయించినట్లు జిల్లా పరిషత్ సీఈఓ జి.నాసరరెడ్డి తెలిపారు.
సోమవారం స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో ఆయా మండలాలకు నియమితులైన ఎంపీడీఓలకు జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఉత్తర్వులను అందించారు. ఈ సందర్భంగా సీఈఓ నాసరరెడ్డి మాట్లాడుతూ బీవీ రమణారావును దేవనకొండ, బీ నూర్జహాన్‌ను మంత్రాలయం, కె.విజయశేఖర్‌రావును కౌతాళం, జి.ప్రభావతిదేవిని పెద్దకడుబూరు, ఎ.మద్దిలేటి స్వామిని ఆలూరుకు నియమించామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ ఈవీ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## ఉచిత విద్య ప్రవేశాల దరఖాస్తు గడువు పొడిగింపు

### -డీఈఓ ఎస్.శామ్యూల్ పాల్,



కర్నూలు ఎడ్యుకేషన్,
విద్యాహక్కు చట్టం ప్రకారం 2025-26 విద్యా సంవత్సరానికి ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్య ప్రవేశాలకు దరఖాస్తు గడువు పొడిగించినట్లు డీఈఓ ఎస్.శామ్యూల్ పాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం సీట్లను పేద విద్యార్థులకు కేటాయించాల్సి ఉందన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి ఉచిత విద్యను అందించే జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలు గడువులోపు తమ వివరాలను విద్యాశాఖ వెబ్‌సైట్ %ఠ్ట్రం://ఏంవ.ఖజూ.స్త్రశీజ.ఱఅ%లో నమోదు చేసుకోవాలన్నారు. విద్యార్థులు మే నెల 2 నుంచి 19వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఐబీ, సీబీఎస్ఈ, ఐసీఎస్సీ సిలబస్ పాఠశాలల్లో ప్రవేశాలకు ఈ ఏడాది ఏప్రిల్ 1వ తేది నాటికి ఐదేళ్ల వయస్సు, స్టేట్ సిలబస్ పాఠశాలల్లో ప్రవేశాలకు జూన్ 1వ తేది నాటికి ఐదేళ్ల వయస్సు నిండిన పిల్లలు దరఖాస్తుకు అర్హులన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల డేటా ఆధారంగా వచ్చే నెల 20 నుంచి 24వ తేదీ వరకు విద్యార్థుల ప్రవేశాలకు అర్హతల ఆధారంగా లాటరీ తీస్తామన్నారు. 29న లాటరీ ఫలితాలను విడుదల చేసి, జూన్ 8వ తేదీన ప్రవేశాల నిర్ధారణ చేస్తారని, రెండో విడత జూన్ 11న సీట్ల కేటాయింపు జాబితా విడుదల చేసి, 18న ప్రవేశాల నిర్ధారణ చేస్తామన్నారు

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229



# హీరోల కోసం త్రివిక్రమ్ చూపు

## - వెంకటేశ్‌తో చేస్తాడన్న ప్రచారం


మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ పైనే అందరి చూపు ఉన్నా..ఆయన చూపు ఎవరి వైపు అన్నదే ఇప్పుడు చర్చ. నిత్యం పెద్ద హీరోలు, భారీ బడ్జెట్ సినిమాలతో త్రివిక్రమ్ కాంపౌండ్ కళకళలాడేది. కానీ ఇప్పుడు వెలవెల బోతోంది. త్రివిక్రమ్ తో సినిమా చేసేందుకు హీరోలు దొరకని పరిస్థితి. హీరో అంటే ఇక్కడ స్టార్ హీరోలండి బాబు. ఈ పరిస్థితి రావడానికి కారణం కూడా మన గురూజీనే. కేవలం స్టార్ హీరోలతో మాత్రమే సినిమాలు చేస్తానని పట్టుబడతాడు. అదే దెబ్బ కొట్టేసింది. ఎందుకంటే స్టార్ హీరోలు అందరూ పాన్ ఇండియా బడ్జెట్ లో చేసేస్తున్నారు. పైగా రియలస్టిక్ సినిమాలకే జెండా ఊపుతున్నారు. క్లాస్ సినిమాలు తీసే త్రివిక్రమ్ కు ఇది అడ్డంకిగా మారింది. బన్నీతో సినిమా ఉంటుందని ప్రచారం జరిగినా.. అది ఇప్పట్లో ఉండేలా కనిపించలేదు. అట్లీ మూవీ అయ్యాకే ఉంటుంది. దానికి ఇంకో మూడేళ్లు పడుతుంది. అప్పటి దాకా ఖాళీగా ఉండటం కన్నా వెంకటేశ్ తో తీస్తే బెటర్ అంటున్నారు. కానీ దానికి త్రివిక్రమ్ నుంచి గ్రీన్ సిగ్నల్ రావట్లేదు. త్రివిక్రమ్ తో చేయడానికి వెంకీ సిద్ధంగానే ఉన్నాడు. ప్రస్తుతం భారీ హిట్ తో ఖాళీగా ఉన్నాడు. కాబట్టి వెంకీతో మూవీ చేసి తానేంటూ త్రివిక్రమ్ నిరూపించుకుంటే బెటర్ అంటున్నారు ఆయన ఫ్యాన్స్. వెంకీ నటించిన ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాలకు త్రివిక్రమ్ డైలాగులు రాశాడు. ఇద్దరి కాంబోలో వచ్చిన నువ్వు నాకు నచ్చావ్ పెద్ద హిట్. కాబట్టి మళ్లీ ఓ మూవీ చేస్తే బాగుంటుందని వీరి ఫ్యాన్స్ అంటున్నారు. మరి త్రివిక్రమ్ ఏం చేస్తాడో చూడాలి.

# హిట్-3తో వస్తున్న నాని



హ్యాట్రిక్ హిట్స్‌తో మంచి జోష్ మీదున్నాడు నాని. దసరా, సరిపోదా శనివారంతో హండ్రెడ్ క్రోర్ హీరోగా ఛేంజయిన న్యాచురల్ స్టార్ నుండి వస్తోన్న చిత్రం హిట్ 3. ఇప్పటి వరకు నాని కెరీర్‌లోనే మోస్ట్ వయెలెంట్ పిక్చర్‌గా రాబోతుంది. మే 1న థియేటర్లలోకి వచ్చేస్తున్నాడు అర్జున్ సర్కార్. ఇప్పటి వరకు ఈ సిరీస్ నుండి వచ్చిన టూఫిల్మ్స్ మంచి హిట్ కొట్టడంతో పాటు నాని హీరో కావడంతో హిట్ 3పై భారీ అంచనాలున్నాయి. అయితే హిట్ 3కి టఫ్ కాంపిటీషన్ ఇచ్చేందుకు హాలీవుడ్ తో పాటు కోలీవుడ్ చిత్రాలు వచ్చేస్తున్నాయి. సంక్రాంతి సీజన్ తర్వాత ఇప్పటి వరకు డ్రై సీజన్ నడిచింది. కొన్ని అడపా దడపా చిత్రాలు కొన్ని డబ్బింగ్ మూవీస్ సందడి చేశాయి. ఏప్రిల్ మొత్తం బాక్సాఫీస్ డల్ అయ్యింది. ఇప్పుడు మేలో వచ్చే సినిమాలపైనే హోప్స్. మేడేన వచ్చేస్తున్నాడు నాని. ఇదే సినిమాను పాన్ ఇండియా భాషల్లో డబ్ చేసి రిలీజ్ చేస్తున్నారు. అయితే సౌత్, నార్త్ బెల్టులో హిట్ 3తో కొన్ని సినిమాలు పోటీపడుతున్నాయి. ముందుగా సూర్య.. హిట్ 3కి పోటీగా రెట్రోను మల్టీ లాంగ్వేజ్‌లో సినిమాను దింపుతున్నాడు. అలాగే టూరిస్ట్ ఫ్యామిలీ తమిళనాడులో రెట్రోతో పాటు హిట్ 3కి పోటీగా రాబోతుంది. హిందీ బెల్ట్‌లో చూస్తే సీనియర్లు అజయ్ దేవగన్ 2018లో వచ్చిన సక్సెస్ ఫుల్ మూవీ రైడ్‌కు సీక్వెల్‌గా రైడ్ 2 మే 1న రిలీజ్ చేస్తున్నాడు. సంజయ్ దత్ ది భూత్నీ కూడా అదే రోజు భయపెట్టేందుకు వస్తోంది. ఈ సినిమాలకే పిచ్చ కాంపిటీషన్ ఉంటే హాలీవుడ్ నుండి ధండర్ బోల్ట్స్ వివిధ భాషల్లో రిలీజౌతుంది. ఇంత టఫ్ కాంపిటీషన్ ఉన్నప్పటికీ.. డేర్ చేసి వస్తున్నాడు నాని. ఇప్పటికే విపరీతమైన ప్రమోషన్లను చేసిన న్యాచురల్ స్టార్. వీటికి తోడు ఐపీఎల్ ఉండనే ఉంది. మరీ ఇన్ని అవరోధాలను దాటుకుని నాని హిట్3 ఎలాంటి హిట్ కొడతాడో చూడాలి.



# ఆరెక్స్ బ్యూటీ వాటితోనే సరిపెడుతుందిగా..?


బాలీవుడ్ లో సీరియల్స్ చేస్తూ ఉన్న భామని ఆరెక్స్ 100 తో టాలీవుడ్ కి పరిచయం చేశాడు డైరెక్టర్ అజయ్ భూపతి. పాయల్ రాజ్ పుత్ చేసిన ఆరెక్స్ 100 సినిమా సూపర్ హిట్ అయ్యింది. ఐతే పాయల్ కన్నా ముందు అజయ్ ఈ పాత్ర చేయాలని తెలుగులో అప్పటికే పాపులారిటీ సంపాదించిన కొందరు హీరోయిన్స్ ని అడిగాడు. కానీ వాళ్లంతా ఆ పాత్రని రిజెక్ట్ చేశారు. ఐతే పాయల్ మాత్రం ఇలాంటి సినిమాతో ఎంట్రీ బాగుంటుందని ఆలోచించి పిక్ చేసుకుంది. ఇక ఆరెక్స్ 100 సినిమా రిలీజ్ తర్వాత పాయల్ రాజ్ పుత్ టాలీవుడ్ లో మంచి క్రేజ్ తెచ్చుకుంది. ఆ సినిమాలో హీరోయిన్ పాత్ర పాయల్ తప్ప వేరే ఎవరైనా నాట్ సూటబుల్ అనేలా చేసింది. ఐతే ఆరెక్స్ 100 తర్వాత పాయల్ కి మళ్లీ అదే తరహా పాత్రలు రావడం జరిగింది. ఐతే ఒకటి రెండు పర్వాలేదు కానీ తనని అందరు అలానే చూస్తున్నారని పాయల్ ఫీలైంది. కొన్ని సినిమాల్లో మంచి రోల్స్ పడినా అవి సరిగా ఆడకపోవడంతో అమ్మడు కెరీర్ లో వెనకపడింది. ఐతే మళ్లీ ఆరెక్స్ 100 డైరెక్టర్ అజయ్ భూపతితోనే మంగళవారం సినిమా చేసింది పాయల్ రాజ్ పుత్. ఆ సినిమాలో తన నటనతో మెస్మరైజ్ చేసింది అమ్మడు. అదేంటో పాయల్ లో కొత్త కోణాన్ని.. ఆమె లోని నటిని అజయ్ భూపతి మాత్రమే గొప్పగా చూపించగలుగుతున్నాడు. ఈ విషయంలో అజయ్ భూపతికి క్రెడిట్ ఇవ్వాల్సిందే. మంగళవారం సినిమాలో పాయల్ నటనతో ఇంప్రెస్ చేసింది. ఐతే ఆ తర్వాత మళ్లీ కెరీర్ ఊపందుకుంటుందని అనుకోగా పెద్దగా ఛాన్స్ లు రాలేదు. ఐతే పాయల్ ఫ్రీ టైం లో ఎక్కువగా ఫోటో షూట్స్ చేస్తూ కాలం వెళ్లదీస్తుంది. అమ్మడు ఈమధ్య కాలంలో సినిమాల్లో కన్నా ఫోటో షూట్స్ లోనే ఎక్కువ కనిపిస్తుంది. అది పాయల్ ఫ్యాన్స్ కి కాస్త అసంతృప్తిగా ఉంది. అఫ్కోర్స్ సిల్వర్ స్క్రీన్ మీద చేసే గ్లామర్ షో కన్నా ఫోటో షూట్స్ తోనే ఫాలోవర్స్ ఎక్కువ ఎంటర్టైన్ అవుతున్నారు. అయినా కూడా పాయల్ ని మళ్లీ తర మీద చూడాలని ఉత్సాహ పడుతున్నారు. మంగళవారం 2 ఉంటుందని న్యూస్ వినిపిస్తున్నా అందులో పాయల్ ఉంటుందా లేదా కొత్త హీరోయిన్ ని తీసుకొస్తారా అన్న డౌట్ ఉంది



# వరుణ్ తేజ్..మేర్లపాక కాంబోలో మూవీ


బ్యాక్ టు బ్యాక్ డిజాస్టర్స్ తో డౌన్ ఫాల్ లో ఉన్నాడు మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్. ఎన్నో ఆశలు పెట్టుకున్న మట్కా మొదటి ఆటకే మకాం సర్దేసింది. దీంతో కాస్త గ్యాప్ తీసుకుని కథలపై దృష్టి పెట్టిన ఈ మెగా హీరో యంగ్ డైరెక్టర్ మేర్లపాక గాంధీ డైరెక్షన్ లో సినిమా చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఈ సినిమాను యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.మేర్లపాక గాంధీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు కొరియన్ కనకరాజ్ అనే క్రేజీ టైటిల్ ఫిక్స్ చేసినట్టు సమాచారం. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్ లోని ఆచార్య సెట్ లో జరుగుతుంది. సినిమాలో వచ్చే ఐటమ్ సాంగ్ కోసం అక్కడ నిర్మించిన ప్రత్యేక సెట్స్ లో సాంగ్ షూట్ చేస్తున్నారు. ఈ కోసం హాట్ బ్యూటీని రంగంలోకి దింపుతున్నారు. హుషారు, బంగార్రాజు వంటి సినిమాలలో మెప్పించిన దక్షా నాగర్కర్ కొరియన్ కనకరాజ్ లో వరుణ్ తేజ్ తో కలిసి ఆడిపాడనుంది. లాంగ్ గ్యాప్ తర్వాత వస్తున్న వరుణ్ తేజ్ ఈ సినిమాతో స్ట్రాంగ్ కంబ్యాక్ ఇవ్వలని భావిస్తున్నాడు. ఈ సినిమా కోసం వరుణ్ తేజ్ తైక్వాండో లో ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నాడు. వరుణ్ తేజ్ కెరీర్ లో 15వ సినిమాగా వస్తున్న ఈ సినిమాకు థమన్ సంగీతం అందిస్తున్నాడు. మరి వరుణ్ ఆశను మేర్లపాక గాంధీ నెరవేరుస్తాడో లేదో రానున్న రోజుల్లో తెలుస్తుంది.

# ఎన్టీఆర్-నీల్ కాంబినేషన్ 2026 జూన్ రిలీజ్ అంటూ ప్రకటన



ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ ఈ కాంబినేషన్లో సినిమా అనగానే అంచనాలు ఆకాశాన్నంటాయి. కెజియఫ్, సలార్ సినిమాల తర్వాత ప్రశాంత్ నీల్ చేస్తున్న సినిమా కావడం ఒకటైతే ఇది ఆయన డ్రీమ్ ప్రాజెక్ట్ అవడం టైగర్ ఫ్యాన్స్ ఈ సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. అత్యంత భారీ బడ్జెట్ పై తెరకెక్కుతున్న ఈ సినిమాలు టాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ తో పాటు ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. కన్నడ భామ రుక్మిణి వసంత్ హీరోయిన్ గా నటిస్తుండగా రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు.కాగా ఈ సినిమాను 2026 సంక్రాంతి కానుకగా రిలీజ్ చేస్తామని పూజా కార్యక్రమాలు నిర్వహించిన రోజు ప్రకటించారు మేకర్స్. కానీ అనుకోని కారణాల కారణంగా షూటింగ్ వాయిదా పడుతూ వస్తుండడం, మధ్యలో వార్ 2కు ఆగస్టులో ప్రమోషన్స్ కోసం డేట్స్ ఇవ్వాల్సి ఉండడం వంటి కారణంగా ఈ సినిమా సంక్రాంతికి రాదు అనే వాదనలు వినిపించాయి. ఆ వాదనలకు తెరదించుతూ న్యూ రిలీజ్ డేట్ ను ప్రకటించారు మేకర్స్. 2026 జూన్ 25న ఎన్టీఆర్ నీల్ సినిమాను రిలీజ్ చేస్తామని అనౌన్స్ చేసారు. అలాగే యంగ్ టైగర్ పుట్టిన రోజు కానుకగా మే 20న న ఎన్టీఆర్, నీల్ సినిమా గ్లిమ్స్ రిలీజ్ చేయనున్నట్టు ప్రకటించారు మేకర్స్. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. వారం క్రితం యంగ్ టైగర్ ఈ సినిమా సెట్స్ లో పాల్గొన్నారు.

# గ్యాప్ ను పూరించాలని చూస్తోన్న సంయుక్త!



గతేడాది వచ్చిన గ్యాప్ ను ఫుల్‌ఫిల్ చేయడానికి ఇప్పుడు సంయుక్త చాలా గట్టిగా ట్రై చేస్తోంది. ప్రస్తుతం అమ్మడి చేతిలో ఆరు సినిమాలున్నాయి. ఆ ఆరు ప్రాజెక్టుల్లో మూడు మైథాలాజికల్ సినిమాలే అవడం విశేషం. సినీ ఇండస్ట్రీలో ఎవరికి ఎప్పుడు ఎలా ఛాన్సులొచ్చి బిజీ అయిపోతారో తెలియదు. అందుకే అంటారు ఇండస్ట్రీలో ప్రతీ శుక్రవారానికి స్టార్లు మారుతూ ఉంటారని. అలా సడెన్ గా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన భీమ్లా నాయక్ సినిమాతో ఇండస్ట్రీలోకి వచ్చి ఆ సినిమాలో రానాకు జోడీగా నటించి అందరి కళ్లలో పడింది సంయుక్త మీనన్. మొదటి సినిమానే పవన్ సినిమా కావడం, దానికి తోడు ఆ సినిమా హిట్ అవడంతో సంయుక్తకు ఆఫర్లు క్యూ కట్టాయి. రెండో సినిమాగా కళ్యాణ్ రామ్ తో బింబిసార చేసింది. ఆ సినిమా కూడా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఆ తర్వాత మూడో సినిమాగా సార్ సినిమాను ధనుష్ తో కలిసి చేసి మరో సూపర్ డూపర్ హిట్ ను అందుకుంది సంయుక్త. దీంతో కెరీర్ స్టార్టింగ్ లోనే బ్యాక్ టు బ్యాక్ విజయాలతో హ్యాట్రిక్ హిట్స్ అందుకున్న లక్కీ హీరోయిన్ గా సంయుక్త మారిపోయింది. సార్ తర్వాత మెగా మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ తో కలిసి విరూపాక్ష సినిమా చేస్తే ఆ సినిమా అందరినీ ఆకట్టుకుంది. విరూపాక్షలో ఏకంగా నెగిటివ్ టచ్ ఉన్న పాత్ర చేసి అందరినీ ఆశ్చర్యపరించింది సంయుక్త. విరూపాక్ష తర్వాత సంయుక్త డిమాండ్, క్రేజ్ మరింత పెరిగాయి. దీంతో అమ్మడికి ఆఫర్లు కూడా బాగానే వచ్చాయి. విరూపాక్ష తర్వాత రెండోసారి కళ్యాణ్ రామ్ తో డెవిల్ సినిమా కోసం జతకడితే ఆ సినిమా పెద్దగా ఆడలేదు. అయితే సంయుక్త నుంచి డెవిల్ తర్వాత మరో సినిమా వచ్చింది లేదు. సంయుక్త చేతిలో పలు ప్రాజెక్టులున్నప్పటికీ గతేడాది మాత్రం తన నుంచి ఒక్క సినిమా కూడా రాలేదు. గతేడాది వచ్చిన గ్యాప్ ను ఫుల్‌ఫిల్ చేయడానికి ఇప్పుడు సంయుక్త చాలా గట్టిగా ట్రై చేస్తోంది. ప్రస్తుతం అమ్మడి చేతిలో ఆరు సినిమాలున్నాయి. ఆ ఆరు ప్రాజెక్టుల్లో మూడు మైథాలాజికల్ సినిమాలే అవడం విశేషం. వాటిలో నిఖిల్ తో చేస్తున్న స్వయంభు, బెల్లంకొండ శ్రీనివాస్ హైంధవ, బాలయ్యతో చేస్తున్న అఖండ2 ఉన్నాయి. ఇవి కాకుండా శర్వానంద్ తో నారీ నారీ నడుమ మురారీతో పాటూ బాలీవుడ్ లో మహారాగ్ని క్వీన్స్ ఆఫ్ క్వీన్స్, మలయాళంలో రామ్ అనే సినిమా కూడా చేస్తోంది సంయుక్త. వాటిలో నారీ నారీ నడుమ మురారి సినిమా ఈ సమ్మర్ లో రిలీజ్ కానుండగా, అఖండ2 సెప్టెంబరులో రిలీజ్ కానుంది. ఎంతలేదన్నా ఈ ఇయర్ సంయుక్త నుంచి మూడు సినిమాలు రావడం పక్కా అని ఆమె లైనప్ చూస్తుంటే అర్థమవుతోంది.

Printed Published and owned by Polagoni Rajesh, Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510. at H.No 4-136/12, Journalist colony, Turkayamjal, Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh, epaper. www.saisuryaa.com.www.sai suryaadaily.com.